Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 196 పేజీలు 8 వెల : 5 మంగళవారం 03 ఫిబ్రవరి 2026









## కావాలనే ఎపిలో అల్లర్లకు
# వైసిపి కుట్ర

**శాంతిభద్రతలు సమస్య సృష్టించే పన్నాగం**

**బీజేపీ ఎంపీలు సీఎం రమేశ్, పురందేశ్వరిల ఆగ్రహం**

## జోగిరమేశ్, అంబటిలపై దాడి ఏ రకమైనా ప్రజాస్వామ్యం

గుండాలకు అండగా పోలీసులు నిలబడం దారుణం

జోగి రమేశ్ ఇంటిని పరిశీలించిన సజ్జల




## రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి
# వైకాపా కుట్రలు

**అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు**

**ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదు**

**లడ్డు కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది**

**అందుకే ఫ్రస్టేషన్‌లో నానా యాగీ చేసే ప్రయత్నాలు**

**వైకాపా కుట్రలతో టిడిపి నేతలు జాగ్రత్తగా ఉండాల్సిందే**

**పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్**



అమరావతి:రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ÷ూజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు.

# ప్రజాగ్రహంతోనే
## అంబటి రాంబాబుపై దాడి

వంగవీటి రంగాతో అంబటికి పోలికా

మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు







## కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

**సోషల్ మీడియా పోస్టులపై అప్పీల్ తిరస్కరణ**

# రూ.53.5లక్షల కోట్ల
# బడ్జెట్



**లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

**తయారీ, పర్యాటకం, వ్యవసాయ రంగాలకు ఊతమిచ్చేలా చర్యలు**

**అద్భుత అవకాశాలకు ఈ బడ్జెట్ ఒక రహదారి. వికసిత్ భారత్-2047కు బలమైన పునాదిగా నిలుస్తుంది. దేశం ప్రయాణిస్తున్న సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌కు నూతన వేగం, నూతన శక్తి లభించడం తథ్యం. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి రోడ్‌మ్యాప్‌గా తోడ్పడుతుంది. దేశ ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను కచ్చితంగా తీరుస్తుంది.**

- **2026-27 ద్రవ్యలోటు 4.3 శాతంగా అంచనా**
- **మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు**
- **రూ.28.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు అంచనా**
- **2047 నాటికి సమగ్రాభివృద్ధితో వికసిత్ భారత్ లక్ష్యం**
- **కేంద్రబడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ ప్రతిపాదనలు**

**వికసిత బారత్ దిశగా అడుగులు**

**స్థిరంగా భారతదేశ ఆర్థిక ప్రయాణం**

**ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తీసుకొస్తున్నాం**

**మూడు కర్తవ్యాలు లక్ష్యంగా సాధనే లక్ష్యం**

**ఆత్మనిర్భరత వల్లే 7 శాతం గ్రోత్ రేటు ఆకాంక్ష**

**బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు**

**కంటైనర్ నిర్మాణ రంగానికి రూ.10 వేల కోట్లు**

**200 పారిశ్రామిక క్లస్టర్స్ ఆధునీకరణకు చేయూత**

**మూడు హైస్పీడ్ రైలు కారిడార్ల నిర్మాణం**

**మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు**

న్యూఢిల్లీ: భారతదేశ ఆర్థిక ప్రయాణం స్థిరంగా సాగుతోందని, యువశక్తి కేంద్రంగా బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నామని, గ్లోబల్ మార్కెట్లతో పోటీ పడుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. లోక్ సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. లోక్ సభలో 2026-27 బడ్జెట్ గురించి నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. కేంద్ర బడ్జెట్.. మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు.. కాగా.. 2026-27 ద్రవ్యలోటు 4.3 శాతంగా అంచనా వేశారు. 2027లో రూ.28.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు అంచనా వేశారు. ప్రభుత్వానికి బాసటగా నిలుస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. మూడు కర్తవ్యాలను లక్ష్యాలుగా ప్రకటించారు. ప్రజల ఆశయాలను అందుకోవడమే తమ లక్ష్యమని, ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలతో ఎన్నో కొత్త సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలియ జేశారు. ఈ బ్జడెట్ ను యువశక్తి బడ్జెట్‌గా అభివర్ణించారు. ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తీసుకొస్తున్నామని, రైతులు, దళిత, ఆదివాసీ సమూహాలకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నారు. మూడు కర్తవ్యాలను స్ఫూర్తిగా తీసుకుని కర్తవ్యభవన్‌లో రూపొందించిన బడ్జెట్ ఇదంటూ పేర్కొన్నారు.నిర్మాణాత్మక సంస్కరణలతో ఈ కార్యవ్యాలను సాధిస్తామని, ఇది యూనిక్ బడ్జెట్ అని పేర్కొన్నారు. ఆత్మనిర్భరత వల్లే 7 శాతం గ్రోత్ ఉంటుందని అన్నారు. కర్తవ్యం1: సమ్మిళిత ఆర్థిక వృద్ధి. కర్తవ్యం 2: ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం 3: సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని తెలిపారు. బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు, ఎపి, ఒడిశా, తమిళనాడు, కేరళలో గనుల కారిడార్, మూడు డెడికేటెడ్ కెమికల్ పార్క్‌ల నిర్మాణం చేపడుతామని, ప్రస్తుతమున్న ఎన్‌ఐపిఇఆర్‌ఎస్ ఆధునీకరించడంతో పాటు దేశంలో రెండు హైటెక్ టెక్నాలజీ రూమ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కంటైనర్ నిర్మాణ రంగానికి రూ.10 వేల కోట్లు, దేశంలో కొత్తగా మూడు కెమికల్ రీసెర్చ్ పార్కులు, సెమీకండక్టర్ మిషన్ కోసం రూ.40 వేల కోట్లు, జౌళి రంగానికి కేంద్ర బ్జడెట్‌లో చేయూతనివ్వడంతో పాటు మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం చేపడుతామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. సెమీ కండక్టర్ మిషన్ 2.క్ష ప్రారంభిస్తామని, త్వరలో నేషనల్ ÷బైర్ స్కీమ్ ప్రారంభం, టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి కొత్త పథకం, దేశంలో కొత్త మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు చేయడంతో పాటు ఖాదీ, హ్యాండ్లూమ్, హస్తకళల ప్రోత్సాహానికి పథకం ఏర్పాటు చేస్తామని, అత్యంత నాణ్యత కలిగిన క్రీడా వస్తువుల తయారీకి పథకం ఉంటుందని, 200 పారిశ్రామిక క్లస్టర్స్ ఆధునీకరణకు చేయూతనిస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు కేటాయించడంతో పాటు ఎస్‌ఎంఇ రంగానికి రూ.10 వేల కోట్లు ఇస్తామని, మైక్రో సెక్టార్‌కు రూ.2 వేల కోట్లు ఇస్తామని, ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు ఇస్తామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. నగరాలే దేశ గ్రోత్ ఇంజిన్లు అని, రెండో, మూడో స్థాయి నగరాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పాట్నా, వారణాసిల్లో షిప్ రిపేర్ ఎకోసిస్టమ్, ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్ల అభివృద్ధితో పాటు ముంబై- పుణెళి, పుణెళి-హైదరాబాద్, హైదరాబాద్- చెన్నై రూట్లలో హైస్పీడ్ రైల్ కారిడార్లు నిర్మించడంతో పాటు ఢిల్లీ- వారణాసి, వారణాసి- సిలిగురి మార్గాల్లో హైస్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దేశంలో ఉత్పాదకత, పోటీతత్వాన్ని పెంచి సుస్థితర ఆర్థికాభివృద్ధి సాధించడం. మొదటి కర్తవ్యంలో భాగంగా ఈ ఆరు రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. ఏడు వ్యూహాత్మక, నిర్దేశిత రంగాల్లో ఉత్పాదతక ను వేగవంతం చేయడం, పారిశ్రామిక రంగాన్ని పునరుజ్జీవింపజేయడం వంటివి ప్రధానంగా ప్రస్తావించారు. వికసిత్ భారత్ థీమ్‌గా బడ్జెట్ ఉందన్నారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ మాదిరిగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఉపాధి, వృద్ధిని ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం ఎంతో చేసిందని నిర్మలా సీతారామన్ అన్నారు. 2025లో 350కి పైగా సంస్కరణలు ప్రారంభించినట్లు చెప్పారు.కొన్ని వస్తువులకు పన్నుల మినహాయింపులు, తగ్గింపును ప్రకటించారు. దీంతో పలు వస్తువుల ధరలు తగ్గనున్నాయి.



# దాడులు
## చేయడమే రూల్ ఆఫ్ లా నా?

**అంబటి, జోగి ఇళ్లపై దాడికి సమాధానం చెప్పాలి**

**టిడిపి ప్రభుత్వ తీరుపై మండిపడ్డ రోజా**

చిత్తూరు: అధికారం చేతుల్లో ఉందని అరాచకాలకు తెలుగుదేశం పార్టీ పాల్పడుతోందని మాజమంత్రి ఆర్ కె రోజా మండిపడ్డారు. ఇదేనా ప్రజాస్వమా÷-యం గురించి మాట్లాడే తీరు అంటూ నిలదీసారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని వరుస దాడులకు పాల్పడుతోంది. డైవర్షన్ రాజకీయాల్లో భాగంగానే ఈ దాడులని వైఎస్సార్‌సీపీ నేత ఆగ్రహం వ్యక్తం చేసారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక.. వైఎస్సార్‌సీపీ నేతలపై, ఆఫీస్‌లపై జరిగిన దాడులను నగరి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రస్తావించారు. తాజాగా జరిగిన అంబటి రాంబాబు, జోగిరమేష్ ఇళ్లపై దాడులను ప్రముఖంగా ప్రస్తావిస్తూ.. గతంలో వలభనేని వంశీ, కొడాలి నాని, పేర్ని నాని, సీనియర్ నేత ముద్రగడ, అలాగే మరో సీనియర్ నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, చిత్తూరు రెడ్డప్ప నివాసాలపై జరిగిన దాడుల్ని ప్రస్తావించారు.. కామిరెడ్డి నాని, కేతిరెడ్డి పెద్దారెడ్డి, అబ్బయ్య చౌదరి, భూమన కరుణాకర్ రెడ్డి ఇంటిపై కూటమి పార్టీల శ్రేణులు దాడి చేశాయని గుర్తుచేశారు. దాడిశెట్టి రాజా, ఉప్పల హారికా-ఉప్పల రాము, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడితో పాటు విడదల రజిని.. దేవినేని అవినాష్ పై దాడికి యత్నించారని రోజా అన్నారు. మార్గాని భరత్ ఆఫీస్‌పై, నంబూరి శంకర్రావు ఆఫీసుపై, హిందూపుర్ వైసీపీ ఆఫీస్‌లపై దాడి ఘటనలను ప్రముఖంగా ప్రస్తావించారు. వీటన్నింటితో పాటు తనపైనా ఆర్పీని(జబర్దస్త్ కిర్రాక్ ఆర్పీ) పెట్టి బూతుల తిట్టించారని అన్నారామె. డెక్కన్ క్రానికల్, సాక్షి ఆఫీసులపై టీడీపీ అండ్ కో పార్టీలు దాడులు చేశాయని.. చంద్రబాబు చెబుతున్న రూల్ ఆఫ్ లా అంటే ఇదేనా? అని రోజా ప్రశ్నించారు.

# కులం కాదు..గుణం చూసి ఓటేయండి

**మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

# గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్



హైదరాబాద్: గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు – మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు.
హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాగ్రహంతోనే అంబటి రాంబాబుపై దాడి



విజయవాడ: ప్రజాగ్రహంతోనే వైసీపీ నేత అంబటి రాంబాబుపై దాడి జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భ్రష్టుపట్టిన వైసీపీపై రోజు రోజుకూ ప్రజల్లో వ్యతిరేక పెరుగుతోందన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కుల, మతాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి..? రోడ్డుపక్కన అంబోతులా మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి అంట్గూ ÷ర్ అయ్యారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు.కులానికి అంటగట్టి రాజకీయ లబ్ది పొందే వైసీపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై విమర్శలు చేసే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. అంబటి రాంబాబును ప్రతి ఒక్కరూ చీదరించుకుంటున్నారని తెలిపారు. తాము చాలా సంయమనంతో ఉన్నామన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అశాంతిని నిలపాలన్నదే లక్ష్యంగా జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని మంత్రి కోరారు. పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడంటూ మంత్రి కొల్లు రవీంద్ర ÷ర్ అయ్యారు. సొంత భార్య పేరు మీద వ్యాపారం చేసి ఆమెను కేసులో ఇరికించిన వ్యక్తి పేర్ని నాని అంటూ విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 'నా బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన మాపై దాడులు, అరెస్ట్‌లు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యారు.. ఏం మేం బీసీలం కాదా' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య రాకుండా చూస్తున్నామన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు సరికాదు



హైదరాబాద్: చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నప్పుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను కూడా నేరంగా పరిగణించకూడదన్నది స్థిరమైన న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నెసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప.. తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా? కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస (కండక్ట్) రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను
బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు.
దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పనిచేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సిట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ దుశ్చర్యలు బయటపడాల్సిందే



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేశారు. భార్యాభర్తల సంభాషణలు వినే దుశ్చర్యకు పాల్పడితే విచారణ జరపాలా వద్దా అని ప్రశ్నించారు. తప్పుచేసి మాపైనే అభియోగాలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీదా కక్ష సాధింపు ఆలోచన లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాష్ట్రానికి చెడ్డపేరు తెచ్చిందన్నారు. సాధారణంగా ఉగ్రవాదులు, ఆటంకవాదుల ఫోన్లను ట్యాప్ చేస్తారని.. కానీ ఇక్కడ నాయకులు, జడ్జిలు, వ్యాపారవేత్తల ఫోన్లనే ట్యాప్ చేశారని చెప్పారు. ఆధారాలు లభించిన నేపథ్యంలో విచారణ జరుగుతోందని తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు? ఎందుకు చేశారో.? తేల్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీజేపీ నేతలు బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారని ప్రస్తావించారు. వారి కుటుంబ సభ్యులు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. ఈ నీచానికి ఎవరు ఒడిగట్టారో విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. దుశ్చర్యకు పాల్పడ్డవారికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

# మసిపూసి మారేడుకాయ !

మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమై
నా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యావసర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం, ÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

# చీరల గురించి కాదు..బడ్జెట్‌పై చర్చించండి

**సోషల్ మీడియా వార్తలపై నిర్మలమ్మ అసహనం**

న్యూఢిల్లీ: ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే ఆమె చేనేతకు సంబంధించిన ప్రత్యేకించిన చీరలను ధరిస్తారు. అలాగే ఎంతో హుందాగా దర్శనమిస్తారు. ఈ సందర్భంగా ఏటా ఆమె ధరించే చీరలపై చర్చ సాగుతూనే ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్రోజు నేను ఏం ధరించబోతున్నా ననే ప్రశ్నలు నాకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బ్జడెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బ్జడెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు.బడ్జెట్లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన
విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం

# కావాలనే ఎపిలో అల్లర్లకు వైసిపి కుట్ర

న్యూఢిల్లీ: ఏపీలో కావాలనే జగన్ అండ్ కో అల్లర్లు సృష్టించారని బీజేపీ ఎంపీలు సీఎం రమేశ్, పురంధేశ్వరిలు మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించాలన్న కుట్రలు బయటపడ్డాయని అన్నారు. జగన్ కనుసన్నల్లోనే జోగి రమేశ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఎంపీ సీఎం రమేశ్ ధ్వజమెత్తారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర
ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో శాంతిభద్రతలు ఉన్నాయా లేదా అనేది కేంద్ర ప్రభుత్వానికి తెలుసన్నారు. మూడు రోజుల నుంచి ఏపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నామన్నారు. అంబటి, జోగి రమేశ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబుది కన్‌స్ట్రక్టివ్ మోడ్.. జగన్‌ది డిస్ట్రక్టివ్ మోడ్ అని ఎంపీ రమేశ్ విమర్శించారు. కావాలనే వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని రమేశ్ ÷ర్ అయ్యారు. వైసీపీ ట్రాప్‌లో ఎవరూ పడొద్దని సూచించారు. కూటమి నేతలు ఎవరూ తప్పు చేయొద్దని కోరారు. సీఎం చంద్రబాబు ఏపీలో శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు ఏపీలో సుపరిపాలన అందిస్తున్నారని వెల్లడించారు. ఏపీలో ఉండే వైసీపీ నాయకులకు బ్జడెట్‌పై ఏ మాత్రం అవగాహన లేదని ఎంపీ రమేశ్ అన్నారు. మరోసారి వారు బ్జడెట్ పూర్తిగా చదువుకోవాలని సూచించారు. వైసీపీ నేతలకు ఎంతసేపూ దోచుకోవాలి, దాచుకోవాలనే ఆలోచనేనని ఎంపీ రమేశ్ విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా అంబటి వ్యాఖ్యలున్నాయని ధ్వజమెత్తారు. చంద్రబాబు తల్లిని అవమానించే విధంగా అంబటి మాట్లాడారని ఆగ్రహించారు. మహిళా లోకం కూడా ఆయన వ్యాఖ్యలను సహించదని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలను సభ్యసమాజం గర్హిస్తుందన్నారు.

# మేడారం జాతర విజయవంతం

**ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక మంత్రి సీతక్క వెల్లడి**

ములుగు: మేడారం సమక్క – సారక్క అమ్మవార్ల మహాజాతర విజయవంతం అయిందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు. వీవీఐపీల తాకిడి వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని చెప్పుకొచ్చారు. సమ్మక్క – సారలమ్మ అమ్మవార్లతో తమకు భావోద్వేగ బంధం ఉందని మంత్రి సీతక్క ప్రస్తావించారు. అందుకే అన్ని జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. జాతరకు వెళ్తే ఏదో జరుగుతుందని ఓ వర్గం ప్రచారం చేసిందని తెలిపారు. జాతరను తక్కువచేసి చూపాలన్న కుటిల ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. అయినప్పటికీ జాతరకు జనం తండోపతండాలుగా తరలివచ్చారని చెప్పుకొచ్చారు. మహాజాతర అనంతరం తాను పారిపోయినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేశారన్ని ÷ర్ అయ్యారు. తాను పారిపోయేరకం కాదని.. ప్రజల కోసం పంతం నెగ్గించుకునే వ్యక్తినని స్పష్టం చేశారామె. ఆదివాసీల అస్తిత్వం కోసం పరితపించే బిడ్డనని చెప్పారు.

# జోగిరమేశ్, అంబటిలపై దాడి ఏ రకమైనా ప్రజాస్వామ్యం

విజయవాడ: మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి ఘటనలో టీడీపీ గూండాలకు పోలీసులకు రక్షణగా నిలిచారని వైఎస్సార్‌సీపీ సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదుగంటల పాటు పోలీసుల సమక్షంలో అరాచకం రాజ్యమేలిందని ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ నివాసంపై టీడీపీ గూండాల దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిపై పరామర్శించేందుకు జోగి రమేష్ ఇంటికి సజ్జలతో పాటు ఇతర వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లారు. దాడికి సంబంధిచిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. గుంటూరు పోలీసుల సమక్షంలో అంబటి రాంబాబు ఇంటిపై దాడులు చేశారు. గుంటూరులో టీడీపీ గూండాలు ఏం చేశారో రాష్ట్రప్రజలు చూశారు. టీడీపీ గూండాలకు పోలీసులు రక్షణగా ఉన్నారు. అంబటిని కలిసేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు యత్నించారు. అంబటి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్లిన పార్టీ నేతల్ని అడ్డుకున్నారు. మాజీ హోంమంత్రి ఫోన్ చేసినా పోలీసులు స్పందించలేదు. బాధితుడినే పోలీసులు అరెస్టు చేశాను. మా నేతలను ఎస్పీ కార్యాలయంలో ఎదుట గంట సేపు ఎదురు చూయించారు. ప్లాన్ ప్రకారం అంబటి రాంబాబు,జోగి రమేష్ కుటుంబ సభ్యులపై దాడి జరిగింది. టీడీపీ గూండాలను పోలీసులు కంట్రోల్ చేస్తున్నట్లు యాక్ట్ చేశారు. జోగి రమేష్ కుటుంబానికి ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని సజ్జల ప్రశ్నించారు. బటి,జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేసిన గూండాలపై కేసులు పెట్టలేదు. దాడి ఘటనపై పోలీసులు విచారణ చేపట్టలేదు. కూటమి నేతల అరాచకాల్ని ఎదుర్కొంటాం. కూటమి అరాచకాల్ని జాతీయ స్థాయికి తీసుకెళ్తాం. చంద్రబాబు వైఎస్సార్‌సీపీ శ్రేణులు,నేతల్ని బెదిరింపులు, దాడులు చేసి బెదిరించాలని అనుకోవద్దు. అలా అనుకుంటే భ్రమే అవుతుంది'అని వ్యాఖ్యానించారు.

ఉత్తేజిత దినపత్రిక

## భూసార పరీక్ష నమూనాలను సేకరించుకోవాలి! ఏఓ జి.మల్లేష్ కుమార్

**ఉత్తేజిత న్యూస్ ఫిబ్రవరి 02 సి.బెళగల్**



సి బెళగల్ మండలంలోని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ సి బెళగల్ గ్రామ పరిధిలో నేషనల్ మిషన్ న్యాచురల్ ఫార్మింగ్ ( జాతీయ భద్రత సహజ వ్యవసాయ పథకం )2025 - 26 సంవత్సరం గాను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సహజ వ్యవసాయం కింద సాగు చేస్తున్నటువంటి రైతుల యొక్క రైతు పంట పొలాల యొక్క భూసార పరీక్షా నమూనాలను సేకరించాలని ఆదేశించడం జరిగినది.కావున మండలం వారిగా సి బెళగల్ మండలమునకు 897 శాంపుల్ నమూనాలను సేకరించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది (ఆర్ వై ఎస్ ఎస్) మరియు వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో ఈ భూసార పరీక్ష నమూనాలను త్వరగా సేకరించాలని ఆదేశించారు అదేవిధంగా రైతు సోదరులు కచ్చితంగా భూసార పరీక్ష నమూనాలను చేయించుకోవాలని తెలియజేశారు ఈ నమూనాలను ఎమ్మిగనూరు (ఎస్టిఎల్ )సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ కి పంపనున్నట్లు వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ తెలిపారు.అదేవిధంగా ఈ యొక్క భూసార పరీక్ష నమూనాలను ూనజ,(ాశీఅశ్రీ ఎముశ్రీష్ట్ర ఝుతీస)పోర్టల్ నందు పొందుపరచాలని సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,ఆసిఫ్ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, శేఖర్,సరిత రైతు సోదరులు, రామలింగం,సోమన్న ,తిరుమలేష్ పాల్గొన్నారు.

## రైతులకు రీసర్వే పాస్ బుక్కులు పంపిణీ



**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్**

: తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామం నందు టిడిపి నాయకులు మనోహర్ చౌదరి,గోవిందరెడ్డి,కృష్ణమూర్తి చౌదరి, ఆర్.ఐ వెంకట్ రాముదు,వీఆర్వో నాగేంద్ర లు రైతులకు రాజముద్ర తో కూడిన రీసర్వే పాస్ బుక్కులను సోమవారం రోజున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రీసర్వే అనంతరం రాజముద్రతో కూడిన నూతన పాసు బుక్కులను రైతులకు అందజేశామన్నారు.అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్ పాసు పుస్తకాలను రద్దుచేసి,ఆంధ్రప్రదేశ్ రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు పంపిణీ చేశారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో రంగన్న,విలేజ్ సర్వేయర్ రాజేంద్ర,గ్రామ రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూమిపూజా, ప్రారంభోత్సవ కార్యక్రమాలు

: ముఖ్య అతిథులుగా మాండ్రా శివానందరెడ్డి ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 2:**

నందికొట్కూరు నియోజవర్గం మిడ్తూరు మండలం చింతలపల్లి, ఖాజీపేట గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు మరియు చింతపల్లి గ్రామంలో ఆరోగ్యకేంద్రం భూమిపూజా కార్యక్రమంలో పాల్గొని రైతుసేవా కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం ఖాజీపేటలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మీనిగ కృష్ణుడు కి 42,195/- రూపాయల సంబందించిన చెక్కును నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ రమేష్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ రమణమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, కేదార్ రెడ్డి, ఆది కుమార్ నాయుడు, మనోహర్ రెడ్డి, సర్వోతం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గోకారి, షబ్బు, నరసింహ గౌడ్, నాగేంద్ర, రాంభూపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుధాకర్, శేషి రెడ్డి, స్వామి రెడ్డి, అయ్యన్న, రవికాంత్ రెడ్డి, గ్రామ మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారుల ఆదేశాలతో దాడులు

### బొల్లవరంలో 12 లీటర్ల నాటు సారా స్వాధీనం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 2:**




నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు ఎస్ రామాంజనేయులు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో పంచాయతి దారులు నందికొట్కూరు కోట వీధి వీఆర్వో సి వెంకటరమణ, తలారి కే మహేష్ వారితోపాటు నందికొట్కూరు పట్టణం లోని సీఎస్ఐ పాలెం లో బొల్లవరం సాగర్ ఇంటి ముందర దాడులు చేసి 12 లీటర్లు నాటు సారాయిని స్వాధీన పరచుకోవడం అయినదిఈ దాడులలో ఎస్సై జఫరుల్లా, హెడ్ కానిస్టేబుల్ పి పద్మనాభం,ఎం కె శేఖర్, ఎం శివన్న, సి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల సొమ్ము కాజేసిన దొంగ వైఎస్ జగన్...!

### గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

### - గణపురం ,ప్రాతకోట గ్రామాలలో సీసీ రోడ్లకు భూమి పూజ

### - హాజరైన టిడిపి మండల కన్వీనర్ పలుచాని





**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఫిబ్రవరి 2 న్యూస్ -**

: గత వైసీపీ హాయంలో గ్రామపంచాయతీలను సొమ్ము రాత్రికి రాత్రే కాజేసిన దొంగ వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పగిడ్యాల టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డి అన్నారు . సోమవారం మండల పరిధిలోని గణపురం ,ప్రాతకోట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు భూమి పూజ కార్యక్రమానికి టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, మరియు గణపురం టిడిపి నాయకులు చంద్రేశ్ పాల్గొని రూ:70 లక్షల సంబంధించిన పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని ..గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల తెదేపా పార్లమెంట్ ఇంచార్జ్ మాంద్ర శివానందరెడ్డి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పూర్తి చేసామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయన హెచ్చరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టిన మీలో ఎలాంటి మార్పు రాలేదని బుధులు లేకుండా ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో భారీ పతనం తప్పదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరులో పి.వి.రావు మాల మహానాడు బలోపేతం

**పట్టణ అధ్యక్షుడిగా పెడిషల శ్రీనివాసులు నియామకం..**

**ఉత్తేజిత ప్రతినిధి 02నంద్యాల**



జిల్లా నందికొట్కూరు పట్టణంలో పి.వి.రావు మాల మహానాడు సంస్థ కార్యకలాపాలు మరింత వేగవంతం కావడానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా పెడిషల శ్రీనివాసులను నియమిస్తున్నట్లు తాలూకా గౌరవ అధ్యక్షులు చెరుకు చెర్ల గాబ్రియల్ స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అధికారికంగా ప్రకటించారు.

ఈ సందర్భంగా చెరుకు చెర్ల గాబ్రియల్ మాట్లాడుతూ, మాల సమాజ హక్కుల సాధన, యువతలో చైతన్యం పెంపొందించడం, సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటం చేయడం పి.వి.రావు మాల మహానాడు ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంస్థ బలోపేతానికి నిబద్ధతతో పని చేసే నాయకత్వం అవసరమని, ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తి పెడిషల శ్రీనివాసులేనని విశ్వాసం వ్యక్తం చేశారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన పెడిషల శ్రీనివాసులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. మాల మహానాడు సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ, పట్టణంలో ప్రతి వాడ, ప్రతి కుటుంబానికి సంస్థ చేరేలా కృషి చేస్తానన్నారు. విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు, సామాజిక గౌరవం వంటి అంశాల్లో మాల సమాజానికి బలమైన వేదికగా మహానాడు నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతామని చెప్పారు.

## ఫిబ్రవరి 12న అంగన్వాడీల దేశవ్యాప్త సమ్మె

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 2 :**



నందికొట్కూరు, ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న అంగన్వాడీల సమ్మెకు సోమవారం సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ ,అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ పర్స్ యూనియన్ నాయకులు డి మదర్ బి, లక్ష్మి, కళావతి కలిసి సిడిపిఓ మంగవల్లికి సమ్మె నోటీసు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు ప్రాజెక్టు పరిధిలో ఉన్నఅంగన్వాడి కేంద్రాల సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొంటారని తెలిపారు, అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం రూ 26వేలు నిర్ణయించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్ అయిన అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటీ చట్టం అమలు చేయాలని, ఐ సి డి ఎస్ ను ఏ రూపంలోనూ ప్రైవేట్ టీచ రాదు, ఎఫ్ ఆర్ ఎస్ యొక్క ఈ కేవైసీ పేరుతో లబ్ధిదారులను తొలగించరాదు, తదితర సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, కృషిద్బి, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మరింతగా దిగివస్తున్న బంగారం ధరలు

**24 క్యారెట్ల బంగారం ధర రూ.1,51,530కి చేరిక**

**22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,38,900**

**రూ.3 లక్షలకు చేరుకున్న కిలో వెండి ధర**



హైదరాబాద్: బంగారం, వెండి ధరలు పెట్టుబడిదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీగా పెరిగిన వెండి, బంగారం ధరలు గత నాలుగైదు రోజులుగా అంతే స్థాయిలో పతనమవుతున్నాయి. ఆల్ టైమ్ గరిష్టానికి చేరుకున్న బంగారం, వెండి ధరల్లో భారీగా లాభాల స్వీకరణ జరుగుతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. కొనుగోలుదారులకు ఆనందాన్ని కలిగించకున్నా కొంతమేర దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి సోమవారం ఉదయం 9:30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,51,530కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే ఏకంగా 9,050 రూపాయలు తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,38,900కి చేరింది. నిన్నటి ధరతో పోల్చుకుంటే 8,300 రూపాయలు తగ్గింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1,51,680కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.1,39,050కి చేరుకుంది.మరోవైపు ఇటీవల భారీగా పెరిగిన వెండి కూడా వేగంగా పతనమవుతోంది. ఐదు రోజుల క్రితం రూ.4.25 లక్షలకు చేరిన కిలో వెండి కొద్ది రోజుల్లోనే తిరిగి రూ.3 లక్షలకు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే కిలోకు రూ.50 వేల మేర తగ్గింది. హైదరాబాద్లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కూడా కిలో వెండి ధర రూ.3 లక్షలుగా ఉంది.

# ఉద్వేగ భరితం.. సమ్మక్క వనప్రవేశం..






మేడారం: మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారిని సాగనంపే క్రతువులో గిరిజన సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్ల.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు. పూజారుల బృందానికి చుట్టూ మూడంచెల భద్రతతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సహా పలువురు ఉన్నతాధికారులు వనప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. మొత్తంగా మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల వనప్రవేశంతో వన జాతర పూర్తయ్యింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ దేవతల పనప్రవేశం కార్యక్రమం ఆరంభమయ్యింది. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ మహాఘట్టం జనవరి 28 నుంచి 31వరకు జరుగగా.. శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. సమ్మక్క ప్రధాన పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యలు పూజల అనంతరం పనప్రవేశం చేయిస్తారు. సమ్మక్కతల్లి చిలుకల గుట్టకు వెళ్లనుండగా సారలమ్మ కన్నెపల్లికి చేరుకోనున్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండలం కొండాయికి గోవిందరాజు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల కు పగిడిద్ద రాజును తిరిగి చేర్చనున్నారు. ఈ తంతుతో మహాజాతర ముగిసింది. అమ్మవార్ల దర్శనం అనంతరం మళ్లీ వస్తాం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు పయనమయ్యారు. జాతరలో చివరిరోజు మేడారంలోని వసదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ అమ్మవార్లకి మొక్కులను సమర్పించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడ్డారు. దర్శనం సాఫీగా జరిగినా, రిటర్న్ జర్నీ ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని వాపోయారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ట్యాపింగ్ చేయమని ఏ సిఎం చెప్పరు

**ఫోన్ ట్యాపింగ్ పేరుతో రేవంత్ వేధింపులు**

**బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



సిద్దిపేట: రాజకీయ నేతలకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ నెంబర్లు ఇచ్చి ట్యాప్ చేయమని ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పరని అన్నారు. రేవంత్ రెడ్డి అసలు సమస్యలను పక్కదారి పట్టించడం కోసం ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట పట్టణంలోని రంగదాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ పేరుతో రెండేళ్ల నుంచి బీఆర్ఎస్‌పై వేధింపులు కొనసాగుతున్నాయి. తెలంగాణలో సమస్యలను పక్క దారి పట్టించి.. అలీబాబా 40దొంగలు తరహాలో కాంగ్రెస్ నాయకులు అనేక కుంభకోణాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుల గొంతు నొక్కడం కోసం సిట్ పేరిట కుట్రలు కొనసాగుతున్నారు. రాజకీయ నాయకులకు ట్యాపింగ్‌తో ఎలాంటి సంబంధం ఉండదు. 1875లోనే ట్యాపింగ్‌పై చట్టం వచ్చింది.ఏ ముఖ్యమంత్రి కూడా ట్యాపింగ్ చేయమని ఎవరికి చెప్పరు. ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసం సిట్ వేశారు. విచారణ జరుగుతున్న క్రమంలో వ్యక్తిగత హననం చేసేలా మీడియాకి లీకులు ఇస్తున్నారు. కాంగ్రెస్ కుట్రల నుండి కేసీఆర్ తెలంగాణ తేవడమే నేరమా?. రేవంత్ రెడ్డి కక్షతోనే కేసీఆర్‌కి నోటీసులు ఇస్తూ వేధిస్తున్నారు. రాష్ట్ర మంత్రులు సమ్మక్క సారలమ్మ జాతరకి రమ్మని ఎర్రవెల్లికి వెళ్ళి ఆహ్వానిస్తారు. కానీ, పోలీస్ అధికారులు నంది నగర్ ఇంటి వెళ్లి నోటీసులు ఇస్తారు. ఇది దుర్మార్గమైన చర్య. ప్రతీకార వాంఛతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. ఎలక్షన్ అఫిడవిట్‌లో హరీష్ రావు అడ్రస్ సిద్దిపేటలో ఉంటే హైదరాబాద్ ఇంటి అడ్రస్‌కి నోటీస్ ఇచ్చారు. కేసీఆర్‌కి మాత్రం హైదరాబాద్‌లో నోటీస్ ఇచ్చారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు శిక్ష వేయడం ఖాయం అని ఘాటు విమర్శలు చేశారు.

## నిర్మలమ్మా.. మొర వినుమా!



న్యూఢిల్లీ: కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త

## శంషాబాద్‌లో భారీగా గంజాయి స్వాధీనం

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు శనివారం మధ్యాహ్నం భారీగా విదేశి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసిన అధికారులు వారి వద్ద నుంచి రూ. 9.5 కోట్ల విలువైన 27 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీ బ్యాగుల్లో ఉంచి తరలిస్తుండగా పట్టుకున్నారు. నలుగురు విదేశాల నుంచి వచ్చిన నలుగురితో పాటు గంజాయిని తీసుకు వెళ్లేందుకు వచ్చిన మరో ముగ్గురిని డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బంతిపూల వనంలో గంజాయి మొక్కలు

**దేవాలయ ప్రాంగణలంలో పెంచుతున్న పూజారి**

సంగారెడ్డి ఆయన ఒక పూజారి. అయితేనేం...ఏకంగా బంతిపూల వనంలో గంజాయి మొక్కలు పెంచాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ బంతిపూల వనంపై రైడ్ చేసి పట్టుకున్నారు. బంతి మొక్కల నడుమ ఉన్న గంజాయి మొక్కలను చూసి ఖంగుతిన్నారు. ఆ గంజాయి మొక్కలు అన్నింటినీ పీకి విలువ కట్టారు. వాటి విలువ సుమారుగా రూ.70 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని పంచగం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని దేవాలయం ప్రాంగణంలోగల బంతిపూల మొక్కల్లో పూజారి ఈ గంజాయి మొక్కలను పెంచారు.

## రూ.1.07 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన

నెల్లూరు: జిల్లా అభివృద్ధికి మరో అడుగు పడింది. నెల్లూరులో ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులకు రూ.11 కోట్ల 75 లక్షలు మంజూరైనట్లు మంత్రి నారాయణ తెలిపారు. రూ.1.07 కోట్లతో చేపట్టిన తొలి విడత రోడ్డు పనులకు మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం రామిరెడ్డి కాలువ ఆధునీకీకరణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరును కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు మొత్తం రూ.11 కోట్ల 75 లక్షలతో ఎండ్ టూ ఎండ్ రోడ్ల పనులు చేపట్టామని తెలిపారు. 96 ప్రాంతాల్లో ఈ పనులు జరుగుతున్నాయని.. మార్చి ఆఖరుకల్లా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు. గరంలో శుభ్రత పెంపొందించేందుకు 28 స్వీపింగ్ మిషన్లను కేటాయించామని, రూ.20 కోట్లతో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి నారాయణ వివరించారు. ముంపు ముప్పు నుంచి నెల్లూరును తప్పించేందుకు మాస్టర్ ప్లాన్‌తో ముందుకెళ్తున్నామని.. నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ద

ఎవరికీ ఇబ్బంది కలగకుండా రామిరెడ్డి కాలువ ఆధునికీరణ పనులను చేస్తున్నామని.. ఎవరికైనా నష్టం జరిగితే వెంటనే ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలిపారు. అయితే కొంతమంది దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని, కుట్ర రాజకీయాలను తిప్పికొట్టాలని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అంబటి వ్యవహారం

అమరావతి: వైకాపా నేత అంబటి రాంబాబుపై మంత్రి పార్థసారథి, తెదేపా సీనియర్ నేత వర్ల రామయ్యలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు తండ్రిని ఉద్దేశించి అంబటి చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని పార్థసారథి విమర్శించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి ఏర్పడింది. బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అని డిమాండ్ చేశారు. అంబటి రాంబాబు చరిత్ర ప్రజలకు తెలుసని, సభ్య సమాజం సిగ్గుపడేలా చంద్రబాబు గురించి అంబటి మాట్లాడారని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి అసభ్య వ్యాఖ్యలు చంద్రబాబు ఔన్నత్యాన్ని ఏమాత్రం తాకలేవని వర్ల అన్నారు. అంబటి మాటలు వింటే అతడికి సభ్యత, సంస్కారాలు లేవని అర్థమవుతుందని విమర్శించారు. అంబటి పదజాలాన్ని అతడి భార్యాబిడ్డలు కూడా ఛీకొడతారని వర్ల రామయ్య వ్యాఖ్యానించారు. భారతి గురించి మాట్లాడిన నేతను అరెస్ట్ చేయించి రిమాండ్‌కు పంపామని.. ఇప్పుడు అంబటిపై ఏం చర్యలు తీసుకుంటారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా రాజకీయ పార్టీనా? రౌడీల పార్టీనా? అసాంఘిక శక్తులకు అడ్డానా? అని వర్ల రామయ్య

తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ.. రాజకీయ పార్టీనా? లేక రౌడీల పార్టీనా? అంటూ ప్రశ్నలు సంధించారు. అంబటి రాంబాబు వ్యవహారం హద్దులు దాటిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుపై అంబటి ఉపయోగించిన భాష.. సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, అతడికి సంస్కారం లేదనడానికి ఇది నిదర్శనమని విమర్శించారు. ప్రజలకు ఇప్పటికే అంబటి ప్రవర్తన గురించి తెలుసని.. కానీ ఇంత అప్రాచ్యుడని రాష్ట్ర ప్రజలకు తెలియదన్నారు. చంద్రబాబు లాంటి నాయకుడిపై అశ్లీల పదజాలం ప్రయోగించినా.. ఆయన స్థాయిని ఏమాత్రం తగ్గించలేరని వర్ల రామయ్య అన్నారు. అంబటి వాడిన భాషను అతని కుటుంబ సభ్యులు

సమర్థిస్తారా? లేక ఛీ కొడతారా? అనే ప్రశ్నను ప్రజల ముందుంచారు. ఇలాంటి వ్యక్తిని భరిస్తున్న కుటుంబ సభ్యుల సహనాన్ని అభినందించాల్సిందేనని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గతంలో జగన్ శ్రీమతిపై నోరుజారిన టీడీపీ నేతపై వెంటనే కేసులు పెట్టి అరెస్ట్ చేసిన సందర్భాలను గుర్తు చేసిన వర్ల రామయ్య.. ఇప్పుడు అంబటి రాంబాబు విషయంలో జగన్ ఏం చర్యలు తీసుకుంటారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ అధ్యక్షుడిగా జగన్ వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే.. అంబటి వ్యాఖ్యలను జగన్ సమర్థించినట్లు భావించాల్సి వస్తుందని హెచ్చరించారు. టీడీపీ వర్గాలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే వైసీపీ ప్రయత్నాలు సాగవని వర్ల రామయ్య స్పష్టం చేశారు. అంబటి ప్రవర్తనకు ప్రజలు గత ఎన్నికల్లోనే తగిన బుద్ధి చెప్పారని, అయినా అతని తీరు మారకపోవడం సిగ్గుచేటన్నారు. అంబటి రాంబాబు లాంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల విషయంలో పోలీసులు ఎలాంటి రాజీ పడకూడదని వర్ల రామయ్య పేర్కొన్నారు.

## మేడారం జాతరలో పోలీసుల పనితీరు భేష్

ములుగు: అదివాసీల సహకారంతో పోలీసులు జాతరలో ఉత్సాహంగా విధులు నిర్వహించారని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. వనదేవతలను దర్శించుకున్న డీజీపీ.. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించిన సీసీ పుటేజీల్లో జాతరలో భక్తుల రద్దీ, జాతరకు వచ్చే దారుల్లో ఉన్న ట్రాఫిక్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే జాతరలో పిల్లలు, వృద్ధులు తప్పిపోతే అచూకీ తెలుసుకోవడానికి గత జాతరల్లో జాప్యం జరిగేదని, కానీ ఈ జాతరలో కొత్తగా చైల్డ్ ట్రాక్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టి పిల్లలు, వృద్ధుల చేతులకు హ్యాండ్ బ్యాండ్ పెట్టడం ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను కనుక్కోవడం సులువ గా మారిందన్నారు తద్వారా బాధితులతో పాటు పోలీస్‌శాఖకు సంతృప్తిని కల్గించం దన్నారు. పోలీస్‌శాఖలో విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రెయినీ ఐపీఎస్, డీఎస్పీలు పని నేర్చుకునేందుకు జాతరలో విధులు కేటాయించామన్నారు. 1996లో తాను ట్రైనీ ఐపీఎస్‌గా ఉన్నప్పుడు మేడారం వచ్చానని, అప్పటికీ ఇప్పటికీ జాతరలో చాలా మార్పులు వచ్చా యన్నారు. జాతరకు వచ్చే అన్ని మార్గాల్లో రోడ్లను వెడల్పు చేసి, ట్రాఫిక్ జామ్ అయితే పక్క నుంచి పోయేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ జామ్‌కు అస్కారం లేకుండా పొయిందన్నారు. డ్రోన్ లను ఏర్పాటు చేయడం ద్వారా జాతరలో ప్రతీ మూలకు జరుగుతున్న కార్యకలాపాల ను పరిశీలిం చేందుకు అనువుగా మారిందన్నారు. డీజీపీ వెంట మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్, రామగుండం పోలీస్ కమిషనర్లు సన్‌ప్రీత్ సింగ్, అంబర్ కిషోర్ ఝా తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లర్ మొహమ్మద్ ముజామిల్ అరెస్ట్

తిరుపతి: కర్ణాటక రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ మొహమ్మద్ ముజామిల్‌ను ఏపీ ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. పాత కేసుల్లో పరారీలో ఉన్న స్మగ్లర్లను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. ఇందులో భాగంగానే ఎప్పటి నుంచో పరారీలో ఉన్న మొహమ్మద్ ముజామిల్‌ను పక్కా ప్రణాళిక ప్రకారం అదుపులోకి తీసుకున్నామన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం, చిత్తూరు - నాయుడుపేట రోడ్డు తనపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేశాం.తిరుపతిలోని ఎస్పీ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ హెడ్ సుబ్బరాయుడు, ఎస్పీ శ్రీనివాస్, అదనపు ఎస్పీ కులశేఖర్ శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో టాస్క్‌ఫోర్స్ కఠిన చర్యలను చేపట్టింది. అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నాం. మరో వైపు జాతీయ, అంతర్జాతీయ స్మగ్లర్లపై ప్రత్యేక నిఘా పెట్టాం. ఎర్రచందనం దుంగలను చైనాకు ఎగుమతి చేస్తూ, అదే ముసుగులో శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేస్తున్నాడు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎర్రచందనం స్మగ్లర్లు సయ్యద్ అబ్దుల్ లతీఫ్ అలియాస్ సెట్టు, సేటుభాయ్, వాజీబ్‌తో అతడికి

# 5 రోజులు బ్యాంకులు బంద్...



బ్యాంకుల్లో మీకు ఏదైనా పని ఉందా? కొత్త ఏడాదికి ముందు బ్యాంకుల్లో డిసెంబర్ 31 డెడ్‌లైన్స్ చాలానే ఉన్న సంగతి తెలిసిందే. ఆ పనులు చేసుకోవడానికి ఇంకా కొద్దిరోజులు మాత్రమే ఉంది. అయితే ఇప్పుడు క్రిస్మస్ పండగ సహా వీకెండ్ నేపథ్యంలో వరుసగా సెలవులు వస్తున్నాయి. అంతటా వరుసగా 3 రోజులు బ్యాంకులు బంద్ ఉండగా.. ఇంకా కొన్ని ప్రాంతాల్లో 5 రోజుల వరకు సెలవులు ఉండటం గమనార్హం. క్రిస్మస్ పండగ ఈ సారి సోమవారం వచ్చింది. దీంతో ఆ రోజు డిసెంబర్ 25న దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేసి ఉంటాయి. ఇక అంతకుముందు డిసెంబర్ 23న నాలుగో శనివారం, డిసెంబర్ 24న ఆదివారంతో కలిపి దేశవ్యాప్తంగా అన్ని చోట్లా వరుసగా 3 రోజుల పాటు బ్యాంకులు పనిచేయవన్నమాట. ఇది లాంగ్ వీకెండ్ అని చెప్పొచ్చు. అయితే కొన్ని రాష్ట్రాల్లో, కొన్ని ప్రాంతాల్లో చూసుకుంటే క్రిస్మస్ సహా స్థానిక పండగల నేపథ్యంలో 5 రోజుల వరకు బంద్ ఉన్నాయి. మరి ఈ నెలలో బ్యాంకులు ఆఖరి 10 రోజుల్లో ఎప్పుడెప్పుడు మూసివేసి ఉంటాయనే వివరాలు చూద్దాం.

బ్యాంకుల్లో చాలా మందికి ఎప్పుడూ ఏదో ఒక పని ఉంటుంది. డిసెంబర్ నెలతో ఈ సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో చాలా ఆర్థిక కార్యకలాపాల కోసం బ్యాంకులతో పని ఉంటుంది. అందుకే ఏ రోజు సెలవు ఉంటుందో.. ఏ రోజు బ్యాంకు పని చేస్తుందో తెలుసుకొని దానికి అనుగుణంగా షెడ్యూల్ చేసుకోవాలి. ఇంకా కొన్ని స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి వాటి గడువు కూడా చాలా బ్యాంకుల్లో డిసెంబర్ 31తో ముగుస్తోంది. అందుకే బ్యాంకు సెలవులు ఎప్పుడెప్పుడు ఎక్కడ ఉన్నాయో ఇక్కడ చూడండి.

క్రిస్మస్ బ్యాంక్ సెలవులు.. ఎక్కడ.. ఎలా..

డిసెంబర్ 25 - సోమవారం- దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్. డిసెంబర్ 26- మంగళవారం- క్రిస్మస్ సెలబ్రేషన్స్- మిజోరం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయల్లో బ్యాంకులు మూసివేసి ఉంటాయి. డిసెంబర్ 27- బుధవారం- క్రిస్మస్ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు బంద్. ఇక డిసెంబర్ 24న ఆదివారం, డిసెంబర్ 23 నాల్గవ శనివారం కాబట్టి.. ఇక్కడ 5 రోజుల వరకు సెలవులు ఉన్నాయని గమనించాలి. సమస్యలు ఎప్పుడు వస్తాయి, వాటి లక్షణాలు ఏంటి? అయితే బ్యాంకులకు సెలవులు ఉన్నప్పటికీ.. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలు పనిచేస్తాయి. ఏటీఎం లు, డిపాజిట్ మెషీన్లు కూడా అందుబాటులో ఉంటాయి. ఏదైనా కచ్చితంగా బ్యాంకులు వెళ్లి చేసుకోవాల్సిన పనులకు మాత్రం ఆటంకం కలుగుతుంది. అందుకే.. బ్యాంక్ సెలవుల్ని బట్టి పనుల్ని షెడ్యూల్ చేసుకోవడం ఉత్తమం. ఇక వచ్చే ఏడాది కూడా జనవరి నెలలో బ్యాంకులకు చాలానే సెలవులు ఉంటాయని చెప్పొచ్చు. జనవరి 1 సహా సంక్రాంతి సెలవులు చాలా చోట్లే ఉంటాయి.

# ఇంకా పెరుగుతూనే ఉందిగా!

క్యాపిటల్ గూడ్స్ కేటగిరీ స్టాక్ తమ ఇన్వెస్టర్లకు అదిరే గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్క షేరుకు 4 షేర్లు బోనస్‌గా అందించనున్నట్లు తెలిపింది. దీంతో ఈ కంపెనీ షేర్లు దూసుకెళ్తున్నాయి. గత 5 రోజుల్లోనే ఏకంగా 20 శాతం పెరిగింది. 5 ఏళ్ల కాలంలో చూసుకుంటే 350 శాతం రిటర్న్స్ అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి.

దేశంలో మరోసారి కరోనా మహమ్మారి విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ట్రేడింగ్ లో ఒక్కసారిగా కుప్పకూలాయి. ఇవాళ ఒడుదొడుకుల్లో ట్రేడింగ్ అవుతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితుల్లోనూ క్యాపిటల్ గూడ్స్ పరిశ్రమలో సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్ ( కంపెనీ స్టాక్ అదరగొడుతోంది. గడిచిన 5 రోజుల్లోనే ఏకంగా 20 శాతానికిపైగా పెరిగింది. అందుకు ప్రధాన కారణం ఈ సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ప్రతిపాదించడమే. దీంతో ఈ టవర్ మేకింగ్ కంపెనీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కంపెనీలో ఒక్క షేరు ఉన్న వారికి 4 షేర్లు ఉచితంగా బోనస్‌గా లభిస్తాయి. బుధవారం, డిసెంబర్ 20వ తేదీన జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల ఇష్యూకు ప్రతిపాదన చేసింది. ఒక్క ఈక్విటీ షేరు కలిగి ఉన్న షేర్ హోల్డర్లకు నాలుగు షేర్లు ఉచితంగా అందించనుంది. అయితే అర్హత ఉన్న షేర్ హోల్డర్లకు షేర్లు కేటాయించేందుకు రికార్డు తేదీని ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. ఈ విషయాన్ని ఎక్స్ఛేంజీ ఫైలింగ్ లో సెపరేట్ గా తెలియజేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. మొత్తంగా 126,28,21,120 ఈక్విటీ షేర్లను బోనస్ షేర్లుగా జారీ చేయాలని డైరెక్టర్ల బోర్డు ప్రతిపాదించింది. 2023 సెప్టెంబర్ 30 నాటికి అందుబాటులో ఉన్న కంపెనీ సెక్యూరిటీ ప్రీమియం ఖాతా నుంచి బోనస్ ఈక్విటీ షేర్లు జారీ చేస్తారు. సెప్టెంబర్ 30 నాటికి రూ. 38,450.07 లక్షల నిధులు ఉచిత నిల్వలుగా లేదా క్యాపిటలైజేషన్ కోసం అందుబాటులో ఉన్న షేర్ ప్రీమియంగా ఉంది. బోర్డ్ మీటింగ్ తేదీ నుండి 2 నెలలలోపు బోనస్ షేర్లను క్రెడిట్ చేయనుంది.



హైరిటర్న్స్.. గత 3 ఏళ్ల కాలంలో చూసుకుంటే ఈ స్టాక్ 408 శాతం పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడిని అందించింది. గత ఐదు సంవత్సరాలలో 353 శాతం పెరిగింది. గత సంవత్సరంలో చూసుకుంటే 5.23 శాతం పెరిగింది. 2023 లో ఇప్పటివరకు 9.91 శాతం పెరిగింది. 52 వారాల గరిష్ట స్థాయి రూ. 64.75. 52 వారాల కనిష్ట స్థాయి రూ. 36.25 గా ఉంది. గురవారం ట్రేడింగ్ లో ఈ స్టాక్ 5.78 శాతం పెరిగి రూ. 63.10 వద్ద ట్రేడ్ అవుతోంది. 5 శాతం మేర పెరిగి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందించింది. మూడేళ్ల క్రితం ఇందులో రూ. 1లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ. 5 లక్షల పైన ఉంటుంది. అంటే రూ.4 లక్షలు లాభాలు వచ్చాయి

# 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్..



ఐనాక్స్ ఇండియా ఐపీఓ అదరగొట్టింది. గురువారం రోజున స్టాక్ మార్కెట్లలో 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఐపీఓ గరిష్ఠ ధరతో పోలిస్తే ఒక్కో షేరుపై రూ.290 మేర లాభాలు అందించింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

ఐనాక్స్ ఇండియా ఐపీఓలో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లకు హై రిటర్న్స్ అందించింది. ఈ రోజు స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయిన ఐనాక్స్ ఇండియా ఐపీఓ భారీ లాభాలు అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ. 660తో (అప్పర్ లిమిట్) తో పోలిస్తే ఏకంగా 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఒక్కో షేరు ధర రూ. 949.65 వద్ద లిస్టింగ్ అయింది. అంటే ఒక్క షేరుపై ఏకంగా రూ.300 మేర లాభాలు వచ్చాయి. అయితే, మార్కెట్లలో కరోనా అనిశ్చితితో మళ్లీ కాస్త వెనక్కి తగ్గింది. ప్రస్తుతం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో 3 శాతం తగ్గి 921 స్థాయి వద్ద కొనసాగుతోంది. అయినప్పటికీ ఇన్వెస్టర్లకు మంచి లాభాలే అందించినట్లవుతుంది. ఐనాక్స్ ఇండియా ఐపీఓ డిసెంబర్ 14వ తేదీ నుంచి డిసెంబర్ 18 మధ్య సబ్ స్క్రిప్షన్ కు వచ్చింది. ఈ సందర్భంగా ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించింది. 61.28 రెట్లు మేర సబ్‌స్క్రిప్షన్ అయింది. క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ 147.80 రెట్లతో ముందు వరసలో ఉన్నారు. హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్, రిటైల్ ఇన్వెస్టర్స్ వరుసగా 53.20 రెట్లు, 15.3 రెట్లు సబ్ స్క్రైబ్ చేసుకున్నారు. ఐనాక్స్ ఇండియా క్రయోజనిక్ ఈక్విప్‌మెంట్ తయారీలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇస్రో కోసం ట్రెయిలర్ మౌంటెడ్ హైడ్రోజన్ ట్రాన్స్‌పోర్ట్ ట్యాంక్ తయారు చేసిన తొలి సంస్థగా ఐనాక్స్ ఇండియా నిలిచింది. గత ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికంలో ఐనాక్స్ సీవీఓ కంపెనీ బలమైన ఫలితాలను ప్రకటించింది. 17 శాతం నెట్ ప్రాఫిట్ వృద్ధితో రూ.152.7 కోట్లు లాభాలు చూపించింది. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 23.4 శాతం పెరిగి రూ. 966 కోట్లుగా నమోదైంది. ఐపీఓ పరంగా చూసుకుంటే మార్కెట్లలో 75 -80 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అవుతుందని అంచనా వేసినా ప్రస్తుతం మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితులు ప్రతికూల ప్రభావం చూపాయి. దీంతో 43 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ప్రస్తుతం ప్రాఫిట్ బుకింగ్ సెటిమెంట్ కనిపిస్తోంది. దీంతో ఈ షేర్లు పడిపోతున్నాయని చెప్పవచ్చు. ఎన్ఎస్ఈలో ఇవాళ్టి ట్రేడింగ్ లో చూస్తే లిస్టింగ్ ప్రైస్ రూ.660గా ఉంది. అలాగే ఇంట్రాడే హై వాల్యూ రూ.979 స్థాయిని తాకింది. ప్రాఫిట్ బుకింగ్స్ తో ఒక స్థాయిలో రూ.855.10 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని మళ్లీ రూ.921 స్థాయికి చేరింది. ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది.

# డబ్బు ఆదా చేయొచ్చు!

డిసెంబర్ నెల చివరికి వచ్చేశాం. కొద్ది రోజుల్లోనే 2023 కు బై బై చెప్పేసి 2024 లోకి అడుగుపెట్టనున్నాం. కొత్త ఏడాదిలో తాము చేయాలనుకుంటున్న పనులు , ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకుంటారు చాలా మంది. అలాగే గత సంవత్సరంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగాలను భావిస్తారు. ఇది ఆర్థిక అంశాల్లో చాలా ముఖ్యమైన అంశం. అందుకే కొత్త ఏడాదిలో ఆర్థిక ప్రణాళిక సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. పెట్టుబడులను సమీక్షించుకుంటూ కొత్త పెట్టుబడులు, ఇతర అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొత్త ఏడాది మొత్తం ఆర్థిక స్వావలంబన సాధించడానికి ఏం చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం. అందుకు కార్యాచరణ మూడు భాగాలుగా ఉంటుంది. అందులో మొదటిది తప్పనిసరిగా తీసుకోవలసిన జాగ్రత్తలు. రెండోది పెట్టుబడి మార్గాల్లో రాబడి సమీక్షించుకోవడం. మూడోది పెట్టుబడి లేదా ఖర్చుల సమతౌల్యం చూసుకోవాలి. పర్సనల్ ఫైనాన్స్ జాగ్రత్తల్లో మొదటి ముఖ్యమైన అంశం ఇన్సూరెన్స్. తగినంత జీవిత బీమా, ఆరోగ్య బీమా అనేది కచ్చితంగా ఉండాలి. ఈ విషయంలో ఎలాంటి ఏమరపాటు ఉండకూడదు. చాలా మంది ఇన్సూరెన్స్ భవిష్యత్తులో ఎప్పుడైనా అవసరం అనిపిస్తే తీసుకోవచ్చు లే అని వాయిదా వేస్తూంటారు. ఇది సరైన ఆలోచన కాదు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా ఏటా పెరుగుతుందని గుర్తుంచుకోవాలి. అలాగే కొన్ని రకాల వ్యాధులకు బీమా కవరేజ్ వెంటనే అమల్లోకి రాదు. అందువల్ల అవసరాలకు సరిపోయే బీమా వెంటనే తీసుకోవాలి. పర్సనల్ ఫైనాన్స్ లో మరొక ముఖ్యమైన విషయం.. జీవిత భాగస్వామికి, ముఖ్యమైన వారికి మన పెట్టుబడి వివరాలపై అవగాహన ఉండాలి. ఏదైనా అనుకోని విపత్తు జరిగితే ముఖ్యమైన వివరాలు సులభంగా అందేలా చూసుకోవాలి.

పెట్టుబడి మార్గాల రాబడి సమీక్ష... పెట్టుబడి మీద రాబడిని అర్థం చేసుకోవడానికి వివిధ కొలమానాలు ఉంటాయి. వాటిలో ముఖ్య మైనవి మొత్తం రాబడి , వార్షిక వృద్ధి, ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్, ఎక్స్టెండెడ్ రేట్ ఆఫ్ రిటర్న్. అన్ని పెట్టుబడి మార్గాలకు ఒకే కొలమానాన్ని వాడలేము. ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు మొత్తం రాబడి, వార్షిక ప్రీమియంకు ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్, మ్యూచువల్ ఫండ్స్‌కు ఎక్స్టెండెడ్ రేట్ ఆఫ్ రిటర్న్ అనే కొలమానాలను ఉపయోగించాలి. మార్గంలో మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి చేస్తే అవి ఏడాది దాటిన తర్వాత నుంచిగా గణించాలి.

# కరోనా సోకి బాలికకు మాట పడిపోయింది!



కొవిడ్ వైరస్ సోకి తగ్గినా ఆ తర్వాత అనేక వ్యాధులకు కారణం అవుతుందని ఇప్పటికే ఎన్నోసార్లు రుజువు అయింది. కరోనా అనంతర సమస్యలతో ఏళ్లు గడిచినా ఇప్పటికీ ఎంతో మంది బాధ పడుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఓ ఘటన మానవాళిని మరోసారి భయపెడుతోంది. కరోనా సోకిన ఓ బాలికకు మాట పడిపోవడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది. ఎలా జరిగింది. ప్రస్తుతం ఆ బాలిక పరిస్థితి ఎలా ఉందో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

కరోనా మహమ్మారి. 2019 లో తొలిసారి వెలుగులోకి వచ్చిన ఈ వైరస్.. ప్రపంచం మొత్తాన్ని అతలాకుతలం చేసింది. కరోనాకు పుట్టినిల్లుగా భావిస్తున్న చైనా నుంచే ఈ వైరస్ వ్యాప్తి చెందిందని అనేక ప్రపంచ దేశాలు, సంస్థలు ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పాయి. అయినా ఈ ఆరోపణలను చైనా ఖండిస్తూనే వస్తోంది. మరోవైపు.. కరోనా మహమ్మారి వచ్చి కోలుకున్న తర్వాత కూడా ఎన్నో ఆరోగ్య సమస్యలు బాధితులను వెంటాడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే కొంతమంది కొవిడ్ సోకి చనిపోగా.. మరికొందరు కొవిడ్ అనంతర సమస్యలతో మృతి చెందిన వారు కూడా ఉన్నారు. ఇక కరోనా సోకి తగ్గిన తర్వాత వచ్చే కొన్ని వ్యాధులు దీర్ఘకాలికంగా ఉంటాయని పలు సంఘటనల ద్వారా తెలుస్తోంది. కరోనా సోకిన ఓ 15 ఏళ్ల బాలికకు గొంతు పోయిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది.

అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రంలో ఈ సంఘటన జరిగింది. కొవిడ్ సోకడం వల్ల 15 ఏళ్ల బాలికకు మాట పడిపోయింది. ఈ ఘటన వెలుగు చూడటం స్థానికంగానే కాకుండా యావత్ ప్రపంచాన్ని ఒక్కసారిగా భయభ్రాంతులకు గురి చేసింది. కొవిడ్‌కు కారణమైన సార్స్‌కోవ్ 2 వైరస్.. మానవుల నాడీ మండలాన్ని దెబ్బ తీస్తుందని చెప్పడానికి ఇదే సంకేతమని మసాచుసెట్స్ కన్ను, చెవి ఆస్పత్రి డాక్టర్లు వెల్లడించారు.

మసాచుసెట్స్‌కు చెందిన ఓ 15 ఏళ్ల బాలికకు గతంలో కొవిడ్ వైరస్ సోకింది. అయితే కొన్ని రోజులపాటు ఇంట్లోనే చికిత్స తీసుకున్నా ఆ బాలికకు వైరస్ తగ్గలేదు. దీంతో 13 వారాల తర్వాత శ్వాస కోశ సమస్యలతో ఆస్పత్రిలో చేరింది. దీంతో ఆ బాలికను పరీక్షించిన డాక్టర్లు సంచలన విషయాన్ని కనుగొన్నారు. ఆమెకు వివిధ టెస్ట్‌లు నిర్వహించిన డాక్టర్లు ఆ బాలిక స్వరపేటికలో రెండు స్వర తంత్రులూ నిస్తేజమై గొంతు సంబంధ పక్షవాతం వచ్చినట్లు కనుగొన్నారు. ఈ ఘటన డాక్టర్లనే ఆశ్చర్యపరిచింది. దీంతో ఆ బాలిక గొంతుకు డాక్టర్లు ఆపరేషన్ నిర్వహించి.. గొంతుకు రంధ్రం చేసి ఒక గొట్టాన్ని ఏర్పాటు చేసి ఊపిరి ఆడేటట్లు చేశారు. ఇలా గొంతులో గొట్టం ద్వారా శ్వాస తీసుకోవలసిన పరిస్థితి 13 నెలలపాటు కొనసాగిందని డాక్టర్లు వెల్లడించారు.

# మనదే తప్పు



పాకిస్థాన్‌లో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. ఇక మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం అవినీతి ఆరోపణలతో జైలు శిక్ష అనుభవిస్తుండగా.. మరో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ ఎన్నికల శంఖారావాన్ని మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే గత ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంపై నవాజ్ షరీఫ్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇమ్రాన్ సర్కార్ అనుసరించిన విధానాల కారణంగానే ప్రస్తుతం ప్రపంచ దేశాలు, సంస్థల ముందు పాకిస్థాన్ అడుక్కుతింటోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఆర్థిక సంక్షోభంతో దాయాది దేశం పాకిస్థాన్ పతనం అంచున నిలిచింది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోవడంతో అడుక్కుతినే పరిస్థితికి వచ్చింది. అప్పు కోసం ప్రపంచ దేశాలను, ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ - ఐఎంఎఫ్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. ఇక పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. అయితే ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేందుకు పాక్ ప్రభుత్వం ప్రజలపై భారీగా పన్నులను పెంచేసింది. విద్యుత్, గ్యాస్, ఇంధన ధరలను భారీగా పెంచింది. ఇక గత కొన్ని సంవత్సరాలుగా లండన్ వెళ్లిన పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్.. ఎన్నికల వేళ మళ్లీ స్వదేశానికి తిరిగి వచ్చారు.

ఈ క్రమంలోనే తోషఖానా కేసులో దోషిగా తేలి మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైలు జీవితం అనుభవిస్తుండటం తో ఎన్నికల ప్రచారంలో నవాజ్ షరీఫ్ దూసుకెళ్తున్నారు. మరోసారి పాక్ ప్రధాని పదవిని దక్కించుకోవాలని అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్‌ను ఉద్దేశించి నవాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభానికి భారత్, అమెరికా కారణం కాదని.. పాకిస్థాన్ ప్రభుత్వమే కారణమని తెలిపారు. పాకిస్తాన్ ముస్లిం లీగ్ నవాజ్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థు లను ఉద్దేశించి ప్రసంగిస్తూ నవాజ్ షరీఫ్ ఈ వాఖ్యలు చేశారు. గతంలో 1993, 1999, 2017 లో పాకిస్థాన్ ప్రధానిగా నవాజ్ షరీఫ్ పనిచేశారు. ప్రస్తుతం మరోసారి ప్రధాని కావాలని ఎన్నికల బరిలోకి దిగారు. ఇవాళ పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితికి భారత్, అమెరికా, ఆఫ్ఘనిస్తాన్ కారణం కాదని నవాజ్ షరీఫ్ పేర్కొన్నారు. వాస్తవానికి పాక్‌ను పాకిస్థాన్ తగలబెట్టుకుందని తెలిపారు. 2018 లో పాక్ సైన్యం రిగ్గించే చేయడం ద్వారా పాకిస్థాన్‌లో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సంచలన ఆరోపణలు చేశారు. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం వల్లే పాకిస్థాన్ ప్రజలకు కష్టాలు వచ్చాయని.. అదే ఆర్థిక పతనానికి కారణం అయిందని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించారు. ఇక పాక్ సైన్యం రాజ్యాంగాన్ని ఉల్లంఘించినప్పటికీ చట్టబద్ధత కల్పిస్తారని పాకిస్థాన్ న్యాయవ్యవస్థ పైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరోవైపు.. భారత్‌తో తాను మెరుగైన సంబంధాలను మెరుగుపరుచు కోవాలని అనుకున్నట్లు.. ఇటీవల నవాజ్ షరీఫ్ తెలిపారు. 1999 కార్గిల్ యుద్ధం తనకు తెలియకుండా జరిగిందని నవాజ్ వ్యాఖ్యానించడం ఇరు దేశాల మధ్యే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయా ంశంగా మారింది. తాను పాక్ ప్రధానిగా ఉన్న హయాంలోనే ఇద్దరు భారత ప్రధానులు అటల్ బిహారీ వాజ్‌పేయ్, నరేంద్ర మోదీలు పాకిస్తాన్ సందర్శించిన విషయాన్ని నవాజ్ షరీఫ్ ఇటీవల గుర్తు చేశారు.

# వీసాల రెన్యూవల్ ఇక నుంచి అమెరికాలోనే!

హెచ్1 బీ వీసాదారులకు అమెరికా గుడ్‌న్యూస్ చెప్పింది. ఇక నుంచి హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ కోసం.. వీసాదారులు తమ స్వదేశానికో లేక విదేశాలకో వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి అమెరికాలోనే హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్‌కు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. వివిధ దేశాల నుంచి అమెరికాలో పని చేసేందుకు వెళ్లిన వారు హెచ్? 1బీ వీసాలతో అక్కడ నివసిస్తారు. అయితే ఈ హెచ్ 1 బీ వీసాలు 3 ఏళ్ల కాలవ్యవధికి అందిస్తారు. ఆ 3 ఏళ్ల తర్వాత వాటిని మళ్లీ రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో హెచ్ 1 బీ వీసాలను రెన్యూవల్ చేసుకునేందుకు ఇప్పటివరకు వీసాదారులు చాలా కష్టాలు పడాల్సి వచ్చేది. ఈ హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ కోసం వారి స్వదేశానికో లేక ఇతర విదేశాలకో వెళ్లి రెన్యూవల్ చేసుకునే వారు. అయితే ఇక నుంచి అలాంటి ప్రక్రియకు చెక్ పెడుతున్నట్లు అమెరికా తెలిపింది. అమెరికాలో పనిచేస్తున్న హెచ్ 1బీ వీసాదారులు అమెరికాలోనే వాటిని రెన్యూవల్ చేసుకునేలా కొత్త నిర్ణయాన్ని ప్రకటించింది.

ఇక నుంచి హెచ్ 1 బీ వీసా రెన్యూవల్ కోసం ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అమెరికా చర్యలు చేపట్టింది. వీసా నిబంధనల్లో తాజాగా మార్పులు చేసింది. అమెరికాలోనే ఈ వీసాలను రెన్యూవల్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. అయితే ఈ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా 20 వేల హెచ్ 1 బీ వీసాలను రెన్యూవల్ చేసే ప్రక్రియకు అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే వచ్చే ఏడాది జనవరిలో ఈ ప్రక్రియను అమలులోకి తీసుకు వచ్చేందుకు అమెరికా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే హెచ్ 1 బీ వీసా రెన్యూవల్కు సంబంధించి ప్రస్తుతానికి విధివిధానాలపై ఎలాంటి స్పష్టత లేదని బ్లూమ్ బర్గ్ లా వెల్లడించింది. ఎవరు అర్హులనే విషయం ఫెడరల్ రిజిస్టర్ నోటీసు విడుదలయ్యాకే తెలుస్తుందని పేర్కొంది. అయితే ఈ హెచ్ 1 బీ వీసాల రెన్యూవల్ ప్రక్రియకు సంబంధించి వైట్ హౌస్ అధికారులు తాజాగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలోనే హెచ్ 1 బీ వీసా రెన్యూవల్ కోసం వీసాదారులు ఒక్క మెయిల్ చేస్తే సరిపోతుందని సూచించారు. భారత్‌లో హెచ్ 1బీ వీసాల కోసం చాలా మంది ఎదురు చూస్తూ ఉంటారని.. వాటి కోసం భారతీయులు నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని.. ఈ నవంబరులో అమెరికా విదేశాంగ శాఖ ఉప మంత్రి జూలీ స్టఫ్ పేర్కొన్నారు. భారతీయులకు త్వరగా వీసాలు పునరుద్ధరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ పైలట్ కార్యక్రమంతో భారతీయులే ఎక్కువగా లబ్ధిపొందు తారని అమెరికా అధికారులు వివరించారు. గతంలో వీసా రెన్యూవల్ చేసుకునేందుకు హెచ్ 1 బీ వీసాదారులు అమెరికా దాటి వెళ్లాల్సి వచ్చేది. సాధారణంగా ఈ హెచ్ 1 బీ వీసాల గడువు మూడేళ్లు ఉంటుంది. దాన్ని మరో మూడేళ్లు పొడిగించుకోవడానికి హెచ్ 1 బీ వీసాదారులు అమెరికా నుంచి స్వదేశం తిరిగిరావడమో లేక మరేదైనా దేశానికి వెళ్లి రెన్యూవల్ చేసుకోవడమే చేసుకోవాల్సి ఉండేది. గత జూన్ నెలలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించినపుడు ఈ వీసా రెన్యూవల్ కష్టాలను తప్పించేందుకు డొమెస్టిక్ రెన్యూవల్ పద్ధతిని తీసుకొస్తామని అమెరికా హామీ ఇచ్చింది. దానిలో భాగంగానే తాజాగా ఈ పైలట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

# సోదరుడికి కిడ్నీ దానం చేసిన మహిళ..

ఆపదలో ఉన్న తన సోదరుడిని కాపాడటమే ఆ మహిళ చేసిన అతి పెద్ద తప్పు అయింది. కిడ్నీ పాడై అనారోగ్యంతో కొట్టు మిట్టాడుతున్న తన సోదరుడికి కిడ్నీ ఇచ్చి ఆదుకుంది అతని సోదరి. అయితే ఇదే ఆమె కాపురాన్ని కూల్చింది. తన సోదరుడికి కిడ్నీ ఇచ్చినట్లు చెప్పడంతో ఆ మహిళ భర్త విడాకులు ఇచ్చేశాడు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటు చేసుకుంది. అయితే తన భర్త వాట్సాప్‌లోనే ట్రిపుల్ తలాక్ చెప్పడంతో ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఉత్తరప్రదేశ్‌లోని బైరియాహిలో ఓ మహిళ నివసిస్తోంది. ఆ మహిళ సోదరుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలోనే అతనికి ఒక కిడ్నీ పూర్తిగా పాడైంది. అయితే ఆ వ్యక్తికి వెంటనే కిడ్నీ మార్పిడి చేయాలని డాక్టర్లు సూచించారు. ఆ వ్యక్తికి కిడ్నీ కొనేంత ఆర్థిక స్థోమత లేదు. పైగా కిడ్నీ ఇచ్చేవారు కూడా ఎవరూ దొరకలేదు. దీంతో ఆ బాధితుడి సోదరి తన కిడ్నీని ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. సోదరుడి బాధలు చూడలేక తన కిడ్నీ దానం చేయాలని నిర్ణయించుకుంది. దీంతో డాక్టర్లు ఆపరేషన్ నిర్వహించి.. ఆ మహిళ కిడ్నీని తీసి.. ఆమె సోదరుడికి విజయవంతంగా అమర్చారు. సక్సెస్‌ఫుల్‌గా ఆపరేషన్ పూర్తి కాగా.. ప్రస్తుతం ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అయితే ఈ ఆపరేషన్ తర్వాతే అసలు ఘటన జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన సోదరుడికి కిడ్నీ దానం చేసినట్లు ఆ మహిళ.. సౌదీ అరేబియాలో పని చేస్తున్న తన భర్తకు వెల్లడించింది. ఆ విషయం విన్న మహిళ భర్త తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. ఫోన్‌లోనే తన భార్యను దూషించాడు. అనంతరం ఆ వ్యక్తి అంతటితో ఆగకుండా ఏకంగా వాట్సాప్ ద్వారా ఆ మహిళకు ట్రిపుల్ తలాక్ చెప్తూ విడాకులు ఇచ్చేశాడు. ఆ వ్యక్తి ప్రశంసించడం పోయి తిట్టడంతో ఆ మహిళ షాక్ అయింది. తనకు తన భర్త సౌదీ అరేబియా నుంచి వాట్సాప్‌లో ట్రిపుల్ తలాక్ చెప్పడంతో సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# పిల్లల్ని ఇలా పెంచితే.. బెస్ట్ పేరెంట్స్ మీరే







పిల్లల పెంపకం సులభమైన విషయం కాదు. పిల్లల భవిష్యత్తు గురించిన చాలా విషయాలు తల్లిదండ్రుల ఆలోచనలు, ఆచరణ, పెంపకంపైనే ఆధారపడి ఉంటాయి. తల్లిదండ్రులు పిల్లల్ని.. సరైన దారిలో నడిపించడంతో పాటు.. వారిని బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలి. పిల్లల మంచిగా పెంచడానికి ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఫ్రెండ్లీగా ఉండండి.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలతో ఫ్రెండ్లీగా ఉండరు. వాళ్లమీద యజమాయిషీ చేయిస్తూ ఉంటారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణం ఉండదు. కొంతమంది పిల్లలు వాళ్ల సమస్య గురించి చెప్పినా కసురుకుంటూ ఉంటారు. దీంతో చిన్నారులు వారి మనసులోని భావాలను తల్లిదండ్రులతో పంచుకోవడానికి ఇష్టపడరు. ఇలాంటి వాతావరణం కుటుంబ సభ్యుల మధ్య ఉండటం అంత మంచిది కాదు. అందుకే ఇంట్లో ఎప్పుడూ స్నేహపూర్వకమైన, సరదాలతో కూడిన వాతావరణం ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలి. అలాగని పూర్తిగా వారికి స్వేచ్ఛనివ్వమని కాదు. వారికి స్నేహహస్తాన్ని అందిస్తూనే.. తప్పు చేస్తున్నప్పుడల్లా హెచ్చరిస్తుండాలి.

అరవొద్దు.. పిల్లలకు కొన్నిసార్లు చిన్న చిన్న పనులు చేయమని చెప్తుంటాం. వారు ఆ పనులు చేయకపోతే తిట్టడం, కొట్టడం, అరవడం చేస్తే పిల్లలు ఇంకా మొండిగా తయారవుతారు. ఆప్యాయంగా దగ్గరకి పిలుచుకుని చెప్తే పిల్లలు మాట వింటారు. వేరేవాళ్లతో పోల్చవద్దు.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను వేరే పిల్లలతో పోలుస్తారు. ఇలా చేస్తే.. వాళ్లు నెగటివ్‌గా ఎఫెక్ట్ అవుతుంటారు. మీ పిల్లల్లో ఉన్న ప్రత్యేక లక్షణాలను తెలుసుకోండి. వాటిని మెరుగుపరచడానికి కావలసిన తోడ్పాటు అందించండి. ఇతరులతో పోల్చకండి. మీ పిల్లలు అందరికంటే ప్రత్యేకమైన వారిని గుర్తించండి. ఒత్తిడి పెట్టవద్దు.. కొందరు తల్లిదండ్రుల వారి పిల్లలపై లక్ష్యాలు, ఆశయాలను బలవంతంగా రుద్దుతుంటారు. ఇలాంటి వాతావరణంలో పెరిగే చిన్నారులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతుంటారు. ఫలితంగా వారు చేయాలనుకున్న వాటిని చేయలేకపోతుంటారు. అంతేకాదు.. ఒత్తిడి కారణంగా వాళ్లలో క్రియేటివిటీ పోతుంది. వాళ్ల ఆసక్తిని గుర్తించి, వారిని ఎంకరేజ్ చేయాలి.

# మీ కళ్లు బాగా కనిపిస్తాయ్..!

మనిషికి కంటిచూపు చాలా ముఖ్యమని మనకు తెలుసు. కానీ, డిజిటల్ జనరేషన్‌లో దృష్టి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వయస్సు మీద పడే కొద్దీ.. రావాల్సిన ఇబ్బందులు చిన్నవయస్సు లోనే వచ్చేస్తున్నాయ్. దేశంలో ప్రతి వందమంది చిన్నారుల్లో ఇద్దరి నుంచి ఐదుగురి వరకు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు, గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణాల్లోనే వీరి సంఖ్య ఎక్కువగా ఓ సర్వేలో తేలింది. ఈ ప్రపంచ దృష్టి దినోత్సవం.. ప్రతి ఏడాది అక్టోబర్ రెండో గురువారం నాడు దృష్టి దినోత్సవం నిర్వహిస్తుం టారు. కంటి ఆరోగ్యం, దృష్టి సంరక్షణపపపై అవగాహన పెంచ డానికి ఇది జరుపుతారు. ఈ నేపథ్యంలో.. కంటి ఆరోగ్యానికి హాని చేసే అలవాట్లు, కంటిని సంరక్షించే అలవాట్ల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

ఆరోగ్యకరమైన ఆహారం.. కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి పోషకాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా విటమిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోండి. ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత, కంటిశుక్లం వంటి అనారోగ్యాల ముప్పును తగ్గించడానికి సహాయపడుతుంది.

ప్రశాంతంగా నిద్రపోండి.. కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. నిద్రను నిర్లక్ష్యం చేస్తే.. కళ్లు పొడిబారడం, కంటి సమస్యలు, దృష్టి సమస్యలు ఎదురవుతాయి.

రెగ్యులర్ కంటి పరీక్షలు చేయించుకోండి.. మీ కళ్లను ఆరునెలలకు, ఏడాదికి ఒకసారైన వైద్య పరీక్షలు చేయించుకోవాలి. దీంతో కంటి సమస్యలు, దృష్టి సమస్యలను ముందుగానే గుర్తించచ్చు.


సరిపడా నీళ్లు తాగండి..కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. హైడ్రేట్‌గా ఉండే.. కళ్లు పొడిబారవు, కంటి లూబ్రికేషన్‌ను మెయింటేన్ చేయవచ్చు. మీ కళ్లను రక్షించుకోవడానికి రోజుకు.. కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి.

సన్‌గ్లాసెస్ పెట్టుకోండి.. బయటకు వెళ్లినప్పుడు మీ కళ్లను యూవీ కిరణాల నుంచి సంరక్షించుకోవడానికి.. సన్ గ్లాసెస్ పెట్టుకోండి. తద్వారా, సూర్యరశ్మి వలన కలిగే కంటిశుక్లం, కంటి సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

స్క్రీన్‌కు బ్రేక్ ఇవ్వండి.. ఎక్కువసేపు స్క్రీన్‌లను చూస్తూ ఉండటం వలన డిజిటల్ కంటి ఒత్తిడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలకు కారణమవుతుంది. మీ కళ్లకు విశ్రాంతి ఇవ్వడానికి డిజిటల్ స్క్రీన్‌లకు కొంత బ్రేక్ ఇవ్వండి.


పరిశుభ్రత పాటించండి.. మురికి చేతులతో మీ కళ్లను తాకవద్దు. అపరిశుభ్రంగా ఉన్న చేతులతో కళ్లు తాగితే కంటి ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది.











వీటికి దూరంగా ఉండండి.. స్మోకింగ్‌కు దూరంగా ఉండండి.. స్మోకింగ్ కంటిశుక్లం, మచ్చల క్షీణత, కంటి సమస్యల ముప్పు పెంచుతుంది. ధూమపానం.. కళ్లను పొడిబారేలా చేస్తుంది. కంటి ఆరోగ్యానికి హాని చేస్తుంది.

కళ్లను రుద్దొద్దు.. తరచుగా కళ్లను రుద్దడం వల్ల చికాకు, మంట వంటి సమస్యలు ఎదురవుతాయి. దీని కారణంగా.. కార్నియాకు హాని కలిగే ప్రమాదం ఉంది. కళ్లను తరచూ రద్దితే.. కళ్లు పొడిబారడం, కండ్లకలక, కంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది.


కాంటాక్ట్ లెన్స్ పరిశుభ్రత పాటించకపోతే.. కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం వల్ల కంటి ఇన్ఫెక్షన్‌లు, కార్నియల్ అల్సర్‌లు, మీ కంటి చూపును దెబ్బ తీసే ప్రమాదం ఉంది.

లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అస్పష్టమైన దృష్టి, కంటి నొప్పి, దృష్టిలో ఆకస్మిక మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అవసరమైన వైద్య సంరక్షణను ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. ఇది మీ కంటి అనారోగ్యాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.

స్క్రీన్ టైమ్ ఎక్కువ వద్దు.. కంప్యూటర్‌లు, ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి డిజిటల్ స్క్రీన్‌లు ఎక్కువగా చూస్తే.. కంటి ఒత్తడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలు ఎదరవుతాయి. మీ కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి.. వాటికి దూరంగా ఉండటం మేలు.

# ఇంట్లో ఫ్యాన్‌ని ఈజీగా ఇలా క్లీన్ చేయండి..







మనం ఇంటి ఎంత క్లీన్ చేసినా ఫ్యాన్‌ని క్లీన్ చేయడం మర్చిపోతుంది. దీని వల్ల ఫ్యాన్‌కి దుమ్ము, ధూళితో నిండి ఉంటుంది. అలాంటప్పుడు ఏం చేయాలంటే..


చాలా మంది ఇళ్లలో నేల బానే ఉంటుంది. ఫ్యాన్ మాత్రమే దుమ్ము పట్టి ఉంటుంది. అయితే,ఫ్యాన్‌ని కచ్చితంగా క్లీన్ చేయాలి. లేకపోతే ఇంట్లోనే మొత్తం దుమ్ము పడుతుంది. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. నెలకోసారి క్లీనింగ్.. మనం ప్రతిరోజు ఇంటిని క్లీన్ చేస్తాం. అయితే, వారానికి ఓసారైనా దుప్పట్లని క్లీన్ చేస్తారు. ఫ్యాన్స్‌ని మాత్రం మర్చిపోతారు. అలా కాకుండా కనీసం నెలకోసారైనా ఫ్యాన్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల పట్టిన దుమ్ము పోతుంది. చక్కగా కనిపిస్తుంది. చీపురుతోనే.. అందరూ కూడా రోజు ఇంటిని ఊడుస్తారు. అయితే, వారానికి ఓ సారైనా అదే చీపురుతో దుమ్ముని దుల పండి. ప్రతి రూమ్‌ని క్లీన్ చేసినప్పుడు ఇలా ఫ్యాన్‌ని కూడా క్లీన్ చేయండి. ఇంటి పై కప్పు క్లీన్ చేయడం.. అందరరూ ఇంటిని క్లీన్ చేస్తారు. కానీ, పైకప్పుని క్లీన్ చేయరు. దీని వల్ల ఫ్యాన్‌పై కూడా దుమ్ము పేరుకుపోతుంది. అలా కాకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు పై కప్పుని క్లీన్ చేయండి. కర్టెన్స్ వాడడం.. అయితే, ముందుగా ఇంట్లోకి దుమ్ము రాకుండా చూడండి. దీని వల్ల ఫ్యాన్స్‌పై త్వరగా దుమ్ము పడుతుంది. ముఖ్యంగా, మెయిన్ డోర్, కిటికీలు, తలుపులు మూసి ఉంచండి. వీలు కాకపోతే కర్టెన్స్ వాడండి. దీని వల్ల ఇంట్లోకి దుమ్ము రాకుండా ఉంటుంది. నీటితో తుడవడం.. దుమ్ము మొత్తం దులిపాక ఓ సారి తడిగుడ్డతో తుడవడం, నీరు చల్లి తుడవండి. ఆ తర్వాత పూర్తిగా ఆరిపోయేలా చూడండి. కొద్దిగా కూడా నీరు ఉండొద్దు. అదే విధంగా, తుడిచేటప్పుడు ముందుగా పవర్ ఆఫ్ చేస్తే మంచిదని గుర్తుపెట్టుకోండి.

# కొబ్బరి పాలలో కలిపి జుట్టుకి అప్లై చేస్తే పొడుగ్గా పెరుగుతుంది









కొబ్బరి పాలలో ఈ రెండు కలిపి జుట్టుకి అప్లై చేస్తే పొడుగ్గా పెరుగుతుంది. కొబ్బరి పాలలో ఎన్నో హెల్తీ, బ్యూటీ బెనిఫిట్స్ దాగి ఉన్నాయి. కూరల్లో కొబ్బరిపాలు వేసి వండుతారు. చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో కొబ్బరి పాలని వాడొచ్చు. కొబ్బరిపాల వల్ల వివిధ ప్రయోజనాలను, చర్మ సంరక్షణకు ఎలా వాడాలో చూద్దాం. కొబ్బరిపాలతో ప్రయోజనాలు.. కొబ్బరి పాలలో ఉండే లారిక్ యాసిడ్ గుండె ఆరోగ్యానికి మంచిది. కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో సాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సాయపడుతుంది. ఆహారంతో పాటు కూరల్లో కొబ్బరి పాలని చేర్చుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపరచడంలో సాయపడతాయి. ఇది ఎసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యల్ని తగ్గించంలో సాయపడుతుంది. చర్మానికి.. చర్మాన్ని క్లీన్ చేయడంలో రెండు టీ స్పూన్ల చిక్కటి కొబ్బరి పాలని తీసుకోండి. దీంట్లో శుభ్రమైన గుడ్డని ముంచి ముఖానికి రాయండి. దీని వల్ల చర్మంలోని మురికి, జిడ్డు పోతుంది. అదే విధంగా, కొబ్బరిపాలు, తేనె, గుడ్డు మూడింటిని కలిపి ఫేస్ మాస్క్ వేసుకోవచ్చు. దీని వల్ల చర్మం తేమగా, మృదువుగా తయారవుతుంది. హైడ్రేషన్.. చర్మం తేమని నిలుపుకోవడంలో సాయపడుతుంది. కొబ్బరిపాలు చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచుతాయి. ఇది చర్మ తేమని కోల్పోకుండా చేస్తుంది. చర్మం పొడిబారకుండా, ముడతలు లేకుండా మంచి చర్మాన్ని పొందడానికి సాయపడుతుంది. అలాగే, ఇది చర్మం స్థాయిని బ్యాలెన్స్ సాయపడుతుంది. ఇది చర్మాన్ని బ్యాక్టీరియాతో పాటు ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. చర్మానికి మంచి గ్లో రావడానికి కొబ్బరిపాలు బాగా ఉపయోగపడతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. ఇది చర్మంపై నల్ల మచ్చలు, మడతలు తగ్గించడానికి సాయపడుతుంది. కొబ్బరి పాలతో బ్యూటీ బెనిఫిట్స్.. కొబ్బరిపాలను మనం బ్యూటీని పెంచుకోవడంలో కూడా వాడుకోవచ్చు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, పోషకాలు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది స్కిన్ బ్యూటీ, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సాయపడుతుంది. కొబ్బరిపాలను క్రమం తప్పకుండా, కనీసం వారానికి ఓసారి వాడే వారికి బ్యూటీ బెనిఫిట్స్ అందుతాయి. ఎముకల ఆరోగ్యం.. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేయడంలో కూడా కొబ్బరి పాలు బాగా ఉపయోగపడతాయి. కొబ్బరి పాలలో ఉండే కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యానికి సాయపడుతుంది. ఇది బోలు ఎముకల సమస్యని తగ్గించడంలో సాయపడు తుంది. అదే విధంగా, కొబ్బరిపాలు శరీరంలో మంటను తగ్గించడంలో సాయపడు తుంది. కొబ్బరి పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ మంటను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్, రుమాటాయిడ్ ఆర్థరైటి స్ వంటి పరిస్థితులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. కొబ్బరిపాలలో ఉండే విటమిన్లు, మినరల్స్ ఇమ్యూనిటీని బలంగా చేస్తా యి. ఇది ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా శరీరాన్ని కాపాడుతుంది. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడేందుకు కొబ్బరిపాలు, గుడ్డు, పెరుగు కలిపి హెయిర్ మాస్క్ తయారు చేయండి. దీనివల్ల జుట్టుకి పోషణ అందుతుంది. తేమగా ఉంటుంది. వారా నికి ఓ సారి అప్లై చేస్తే మంచిది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరచడం లో సాయపడుతుంది.

# ఇలా స్టౌ బర్నర్స్ క్లీన్ చేస్తే మంట పెద్దగా వస్తుంది..

స్టౌ మురికిగా ఉంటే చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. వంటలు చేసినప్పుడు నూనె పడి జిడ్డుగా మారుతుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించి కొత్తగా మెరిపించొచ్చు. అవేంటో చూద్దాం. కిచెన్‌లో ఉండే ముఖ్య వస్తువుల్లో స్టౌ ఒకటి. స్టౌ ఒక్కదాన్ని నీట్‌గా ఉంచితే కిచెన్ మొత్తం క్లీన్‌గా అనిపిస్తుంది. అందుకే ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. కానీ, ఎంత క్లీన్ చేసినా కొన్ని సార్లు స్టౌ జిడ్డుగా ఉంటుంది. అలాంటప్పుడు స్టౌని నీట్‌గా ఎలా క్లీన్ చేయాలో ఇప్పుడు చూద్దాం..కావాల్సిన వస్తువులు..

సబ్బు నీరు, పాత గుడ్డ లేదా స్పాంజ్... ముందుగా స్టౌ పై ఉండే బర్నర్స్, ప్లేట్స్ తీయండి. మూలల్లో ఏవైనా అవశేషాలు ఉంటే క్లీన్ చేయండి. అయితే ఎక్కువగా స్క్రబ్ చేయడానికి గీస్తే మరకలు, గీతలు పడతాయి. కాబట్టి, సోప్ వేసి కాసేపు నానబెట్టండి.

అయితే క్లీన్ చేసేటప్పుడు బర్నర్న్ హెూల్స్ మూసిపోకుండా చూడండి. ఒకవేళ మూసి పోతే బ్రష్‌తో క్లీన్ చేయడం మంచిది. ఎందుకంటే బర్నర్స్ క్లీన్ చేయకపోతే మంట సరిగ్గా రాకపోవడమే కాదు, ప్రమాదం కూడా.

బర్నర్స్ క్లీన్ చేయడం.. ఇక బర్నర్స్ క్లీన్ చేయడంలో అమ్మోనియా బాగా పనిచేస్తుంది. అందుకోసం అమ్మోనియా కొని ఓ జిప్‌లాక్ బ్యాగ్‌లో రాత్రిపూట బర్నర్స్ అందులో ఉంచి మరుసటి రోజు క్లీన్ చేస్తే బర్నర్స్ బాగా క్లీన్ అవుతాయి.

ఇక స్పాంజిని సోప్ వాటర్‌లో ముంచి స్టౌ ని రాయండి. స్పాంజితో రుద్దండి. ఇలా చేయడం వల్ల నూనె మరకలు, జిడ్డు మరకలు పోతాయి. ఇలా పూర్తి మరకలు పోయాయనుకోగానే మరో స్పాంజి, తడి గుడ్డతో నీట్‌గా తుడవండి. ఇలా చేస్తే చాలు స్టౌ నీట్‌గా అయిపోతుంది. అయితే, ఎక్కువ రోజులు గ్యాస్‌ని క్లీన్ చేయకుండా ఉండొద్దు. కనీసం వారానికి ఓ సారైనా, పది రోజులకి ఓసారైనా క్లీన్ చేయాలి. లేకపోతే ఎక్కువ రోజులు అలానే ఉంటే మరకలు మొండిగా మారి అస్సలు వదలవు. కాబట్టి, ఎప్పటికప్పుడు గ్యాస్‌ని నీట్‌గా క్లీన్ చేయండి.







# అమ్మాయిల దగ్గర కచ్చితంగా ఉండాల్సిన డ్రెస్సెస్ ఇవే..









ఏ అకేషన్ అయినా.. ట్రెండీగా కనిపించాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. ఈ టిప్స్‌తో ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తారు. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి. అమ్మాయిల దగ్గర కచ్చితంగా ఉండాల్సిన డ్రెస్సెస్ ఇవే.. సందర్భాన్ని బట్టి డ్రెసెస్ ఎంచుకోవడం కాస్తా కష్టమైన పనే. ఒక్కో సందర్భాన్ని బట్టి. ఒక్కో డ్రెస్ సెలక్ట్ చేసుకోవాలి. డేట్ నైట్, ట్రిప్స్, ఫంక్షన్స్ ఇలా ఎన్నో సందర్భాలు ఉంటాయి. వాటన్నింటికీ ఒకటే డ్రెస్ వేసుకెళ్ళలేం. సో.. అకేషన్‌ని బట్టి, డ్రెస్సెస్ వేసుకోండి. అందుకోసం కొన్ని ఫ్యాషన్ మెళకువలు పాటించాలి. కొన్ని డ్రెస్సెస్ వార్డ్‌రోమ్‌లో కచ్చితంగా ఉండాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

క్యాజువల్ వేర్.. క్యాజువల్ షర్ట్, టాప్, ట్యూనిక్‌తో మ్యాచింగ్ ప్యాంట్స్ కూడా వేసుకోవచ్చు. వీటికి లూజ్‌గా ఉండే షర్ట్స్ బెస్ట్ కాంబినేషన్. వీటి వల్ల మీరు ఫ్యాషన్‌గా కనిపించడమే కాకుండా, కంఫర్ట్‌గా కూడా ఫీల్ అవుతారు. టీ షర్ట్స్, షార్ట్స్ వీటిని ఏ టైమ్‌లో అయినా హ్యాపీగా వేసుకోవచ్చు టీ షర్ట్స్, షార్ట్స్ కంఫర్ట్‌తో పాటు స్టైలిష్ లుక్‌ని కూడా అందిస్తాయి. డెనిమ్ షార్ట్స్, కలర్ ఫుల్ టీ షర్ట్స్ ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్‌లో ఉన్నాయి.

మ్యాక్సీ డ్రెస్సెస్.. మ్యాక్సీ డ్రెస్సెస్ కూడా చాలా కంఫర్ట్ డ్రెస్సెస్ అని చెప్పొచ్చు. షాపింగ్, ట్రిప్‌కి వెళ్ళినప్పుడు వీటిని హ్యాపీగా వేసుకోవచ్చు. ఈ డ్రెస్సెస్ స్లీవ్ లెస్ అయినా, స్ట్రాప్ లెస్ అయినా, స్లీవ్స్ అయితే చాలా కంఫర్ట్‌గా ఉంటాయి. ఇవి నార్మల్ జ్యువెలరీతో చాలా బాగా సెట్ అయిపోతాయి.

సన్ డ్రెస్సెస్.. ఇవి ఈజీగా, స్టైలిష్‌గా కూడా ఉంటాయి. ఇలా ప్రింటెడ్ స్లీవ్ డ్రెస్సెస్. వేడిగా ఉన్నప్పుడు హ్యాపీగా వేసుకోవచ్చు. ఇందులో ఫుల్ లెంథ్, నీ లెంథ్, మోకాళ్ళ కిందకి ఇలా చాలా రకాల్లో ఉంటాయి. ఇవి ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్ డ్రెస్సెస్ అని చెప్పొచ్చు.

జంప్ సూట్..ఇవి సాధారణ బట్టలే. అయితే, మాల్‌కి వెళ్ళడం, సినిమాలు, బయటకి వెళ్ళినప్పుడు వీటిని వేసుకోవచ్చు. డెనిమ్ జంప్ సూట్ బావుంటుంది. వీటికి లైట్ వెయిట్ జ్యూవెలరీ, నార్మల్ ఫుట్ వేర్ చాలా బావుంటుంది. అంతేకాకుండా, వీటిని మీ కలర్‌కి నప్పేవి సెలక్ట్ చేసుకోండి.



# నెక్స్ట్ మూవీ..



**టా**లీవుడ్ ఊర మాస్ సినిమాల స్పెషలిస్ట్ డైరెక్టర్ బోయ పాటి శ్రీను. కెరీర్ ప్రారంభం నుంచీ తనదైన పంథాలో సినిమాలు చేస్తూ వస్తున్నారు. ఆ విధం గానే ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్లు అందుకున్నారు. కొన్ని డిజాస్టర్లు కూడా చవిచూశారు. చివరగా ఆయన్నుంచి వచ్చిన 'అఖండ 2: తాండవం' చిత్రం ఆశించిన స్థాయిలో వసూళ్లను రాబట్టలేకపోయింది. దీంతో బోయపాటి నెక్స్ట్ మూవీ ఏంటి? ఏ హీరో డేట్స్ ఇస్తాడు? అనే చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దర్శకుడి తదుపరి ప్రాజెక్ట్ పై ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

ఇప్పటి వరకూ తెలుగు ప్రేక్షకులకు తన మాస్ ఏంటో చూపించిన బోయపాటి శ్రీను.. ఇప్పుడు తన రూటు మార్చి బాలీవుడ్ వైపు అడుగులు వేస్తున్నారని తెలుస్తోంది. బాక్సాఫీస్ దగ్గర మాస్ మసాలా యాక్షన్ తో సెన్సేషన్ క్రియేట్ చేసే బోయపాటి.. త్వరలోనే ఒక భారీ హిందీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన ఇటీవలే ముంబైలో బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రణవీర్ సింగ్ను కలిశారనే వార్త ఇప్పుడు చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది.

బోయపాటి శ్రీను సినిమాలు అంటేనే ఒళ్ళు గగుర్పొడిచే యాక్షన్ సన్నివేశాలు, హై-వోల్టేజ్ మాస్ ఎలిమెంట్స్ ఉంటాయి. గతంలో ఆయన తీసిన తెలుగు చిత్రాలకు ఉత్తరాదిలో కూడా మంచి ఆదరణ లభించింది. యూట్యూబ్ లో ఆయన హిందీ డబ్బింగ్ సినిమాలకు మిలియన్ల వ్యూస్ వస్తుంటాయి. ఇప్పుడు రణవీర్ సింగ్‌తో ఒకవేళ ఆయన సినిమా చేస్తే, పాన్ ఇండియా అప్పీల్ ఉన్న ఊరమాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేసే అవకాశం ఉంది. రణవీర్ ఎనర్జీకి, బోయపాటి మార్క్ ఎలివేషన్స్ తోడైతే వెండితెరపై పూనకాలు రావడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

కాకపోతే రణవీర్ సింగ్‌తో బోయపాటి శ్రీను ప్రాజెక్ట్ గురించి ఎలాంటి అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. మనకందిన సమాచారం ప్రకారం, బోయపాటి ఇటీవల ముంబై వెళ్లి రణవీర్ సింగ్‌ను కలిసి ఒక పవర్ ఫుల్ కథను వినిపించారట. ఇది హీరోకి నచ్చి, ప్రాజెక్ట్ ఫైనల్ అయితే మాత్రం బోయపాటికి పెద్ద అవకాశం దొరికినట్లే అని చెప్పాలి. రణవీర్ 'దురంధర్' వంటి భారీ బ్లాక్ బస్టర్ తో మంచి జోరు మీద ఉండటంతో, ఈ కాంబినేషన్ కుదిరితే బాలీవుడ్ రికార్డులు తిరగరాయడం పక్కా అనే కామెంట్స్ వస్తున్నాయి.

# బాక్సాఫీస్ యుద్ధమే



టాలీవుడ్ బాక్సాఫీస్ చరిత్రలో స్టార్‌డమ్‌తో పాటు పోటీని దశాబ్దాలుగా కొనసాగిస్తూ వస్తోన్న హీరోలుగా మెగాస్టార్ చిరంజీవి , నటసింహ నందమూరి బాలకృష్ణ ప్రత్యేక గుర్తింపు పొందారు. వీరిద్దరి సినిమాలు విడుదలైన ప్రతీసారి అభిమానుల్లో సహజంగానే పోలికలు, చర్చలు, అంచనాలు మొదలవుతాయి. ఒక దశలో చిరంజీవి పైచేయి సాధిస్తే, మరో దశలో బాలకృష్ణ తన మార్క్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వీరిద్దరి మధ్య ఉన్న పోటీ ఆరోగ్యకరమైనదే అయినా, గతంలో అభిమానుల మధ్య మాటల యుద్ధాలు, వివాదాలు కూడా చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌లో ఇద్దరి సినిమాలు పోటీపడితే ఆ రేంజ్ వేరే స్థాయిలో ఉంటుందన్నది తెలుగు సినీ ప్రేక్షకుల అభిప్రాయం. గతంలోనూ సంక్రాంతికి చిరు--బాలయ్య సినిమాలు బరిలోకి దిగిన సందర్భాలు ఉండటం వల్లే ఈ పోటీకి మరింత వెయిట్ వచ్చింది.

ఇప్పుడు మళ్లీ అదే తరహా ఆసక్తికరమైన చర్చ టాలీవుడ్‌లో నడుస్తోంది. చిరంజీవి, బాలకృష్ణ ఇద్దరూ గ్యాంగ్‌స్టర్ నేపథ్య కథల్లో నటిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ కొల్లి తెరకెక్కిస్తున్న కొత్త చిత్రం గ్యాంగ్‌స్టర్ జానర్‌లో రూపొందనుందట. మాస్ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని పవర్‌ఫుల్ క్యారెక్టర్‌తో చిరును చూపించబోతున్నారని సమాచారం. ఈ చిత్రానికి 'కాకా' అనే టైటిల్ పరిశీలనలో ఉందన్న టాక్ కూడా ఈ వార్తలకి ఊతమిస్తున్నాయి. ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తూ, సంక్రాంతి కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. చిరంజీవిని మళ్లీ ఫుల్ మాస్ అవతార్‌లో చూడాలని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అదే సమయంలో నటసింహ బాలకృష్ణ కూడా గ్యాంగ్‌స్టర్ కథతోనే ప్రేక్షకుల ముందుకు రానున్నారని వినిపిస్తోంది. 'వీరసింహారెడ్డి' తర్వాత దర్శకుడు గోపీచంద్ మలినేనితో మరోసారి జట్టు కట్టేందుకు బాలయ్య సిద్ధమవుతున్నారు. ఈ ప్రాజెక్టు ముందుగా పౌరాణిక కథతో మొదలుకాగా బడ్జెట్ పరిమితుల వల్ల ఈ కథని పక్కన పెట్టి మరో కథతో బరిలోకి దిగుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో బాలకృష్ణ పాత్ర మరింత రఫ్ అండ్ టఫ్‌గా, పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్‌గా ఉంటుందని అంటున్నారు. బాలయ్యకు మాస్ ఇమేజ్ ఉన్న నేపథ్యంలో, గోపీచంద్ మలినేని స్క్రీన్‌పై ఆయనను ఏ స్థాయిలో చూపిస్తారోనన్న ఆసక్తి అభిమానుల్లో ఉంది.



# ఆవేదన



**అం**దం కంటే అభినయానికి ప్రాధాన్యం ఇచ్చే నటీమణిగా ఐశ్వర్యా రాజేశ్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. చెన్నైలో జన్మించి, తమిళ చిత్రసీమలో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించిన ఐశ్వర్య, పాత్ర ప్రాధాన్యం ఉన్న కథలకే ఎక్కువగా ఓటు వేస్తూ ముందుకెళ్లారు. గ్లామర్ హీరొయిన్ అనే ముద్రకు దూరంగా, సహజ నటనతో ప్రేక్షకులను మెప్పించగల నటిగా ఆమెకు గుర్తింపు వచ్చింది.

కోలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకున్న ఐశ్వర్య, 'కనా' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. అదే సినిమాను తెలుగులో 'కౌసల్య కృష్ణమూర్తి'గా రీమేక్ చేయడంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. తొలి సినిమాతోనే నటిగా తన సత్తా చూపించిన ఆమెకు, ఆ తర్వాత 'వరల్డ్ ఫేమస్ లవర్', 'టక్ జగదీష్' వంటి చిత్రాల్లో అవకాశాలు లభించాయి. అయితే, ఇవి పెద్ద కమర్షియల్ హిట్స్‌గా నిలవకపోవడంతో ఆమెకు మాస్ రేంజ్‌లో గుర్తింపు రావడానికి కొంత సమయం పట్టింది. అయినా సరే, పాత్ర ప్రాధాన్యం ఉన్న సినిమాలనే ఎంచుకుంటూ ఐశ్వర్య తన ప్రయాణాన్ని కొనసాగించారు.ఆ లోటును పూడ్చింది మాత్రం ' సంక్రాంతికి వస్తున్నాం '. వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ చిత్రంలో భాగ్యలక్ష్మి అనే పాత్రలో ఐశ్వర్య జీవించిన తీరు ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.

భార్యగా, కుటుంబ బాధ్యతలు మోస్తూ, భర్తకు అండగా నిలిచే పాత్రను ఎంతో సహజంగా ఆమె పోషించారు. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి మాత్రమే కాకుండా విమర్శకుల నుంచి కూడా మంచి ప్రశంసలు లభించాయి. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లతో బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో, ఐశ్వర్య కెరీర్ పూర్తిగా మారిపోతుందని సినీ వర్గాల్లో చర్చ జరిగింది. ఇకపై పెద్ద హీరోల సినిమాల్లో వరుస అవకాశాలు వస్తాయని భావించారు. కానీ, ఆ అంచనాలు వాస్తవంగా మారలేదు. 'సంక్రాంతికి వస్తున్నాం' లాంటి పెద్ద హిట్ తర్వాత కూడా అగ్ర హీరోల సినిమాల నుంచి పెద్దగా ఆఫర్లు రాకపోవడంపై ఐశ్వర్య తాజాగా ఓ ఇంటర్వ్యూ లో తన ఆవేదనను వ్యక్తం చేశారు.

ఆ సినిమా తర్వాత తనకు మరిన్ని అవకాశాలు వస్తాయని, పెద్ద చిత్రాల్లో నటించే ఛాన్స్ లభిస్తుందని ఆశించానని తెలిపారు. కానీ, 'హీరోయిన్‌గా ఐశ్వర్య చేయగలదా?' అనే సందేహం టాలీవుడ్ దర్శకులు, హీరోలలో ఉందేమోనని ఆమె అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, తన వద్దకు వచ్చిన కథాబలమున్న సినిమాలతో తాను సంతోషంగా ఉన్నానని చెప్పారు.

# డబుల్ డోస్!!





**టా**లీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. లేటెస్టుగా ఆయన ఖాతాలో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా రూపంలో మరో సక్సెస్ వచ్చి చేరింది. మెగాస్టార్ చిరంజీవి, నయనతార హీరో హీరోయిన్లుగా తెరకెక్కిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్ర పోషించారు. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా రూ.360 పైగా కలెక్షన్స్ రాబట్టింది. దీంతో అనిల్ రావిపూడి నెక్స్ట్ మూవీపై ట్రేడ్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. సంక్రాంతి సీజన్ లో నాలుగు బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టిన అనిల్ రావిపూడి.. వచ్చే ఏడాది సంక్రాంతికి మరో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. తన తదుపరి సినిమా కోసం ఇప్పటికే ఒక ఐడియా క్రాక్ అయిందని అనిల్ ఇటీవల స్వయంగా వెల్లడించారు. ఈసారి సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ నుంచే ఒక విచిత్రమైన జర్నీ స్టార్ట్ కాబోతోందని, వామ్మో వీడేంట్రా బాబూ అంటారని చెప్పారు. కచ్చితంగా మరో మ్యాజిక్ జరగబోతోందని, టైటిలే విచిత్రంగా ఉంటుందని, త్వరలోనే అనౌన్స్ చేస్తానని తెలిపారు. కానీ ఏ హీరోతో చేస్తారనేది అనిల్ రివీల్ చెయ్యలేదు.

సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం, అనిల్ రావిపూడి తన నెక్స్ట్ మూవీ కోసం వెంకటేష్ తో మరోసారి చేతులు కలపబోతున్నారని తెలుస్తోంది. వీరిద్దరి కాంబోలో ఇప్పటికే F 2, F3, 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి నాలుగు చిత్రాలు వచ్చాయి. ఈ హిట్ కాంబినేషన్ లో ఐదో సినిమా రాబోతోందని తెలుస్తోంది. మళ్లీ సంక్రాంతినే టార్గెట్ గా పెట్టుకొని స్క్రిప్ట్ రెడీ చేసుకొని, సెట్స్ మీదకు తీసుకెళ్లేలా పాన్ చేసుకుంటున్నారట. తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారం, ఈ ప్రాజెక్ట్ గురించి మరో ఆసక్తికరమైన విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.టాలీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. లేటెస్టుగా ఆయన ఖాతాలో 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా రూపంలో అనిల్ రావిపూడి-వెంకటేష్ కాంబోలో తెరకెక్కబోయే సినిమాలో మరో హీరో కూడా ఉంటాడని టాక్ నడుస్తోంది. అందు కోసం తమిళ హీరో కార్తీ, మలయాళ హీరో ఫహాద్ ఫాజిల్ పేర్లని పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. మరోవైపు దగ్గుబాటి రానా పేరు కూడా వినిపిస్తోంది. ఇప్పటికైతే ఇవన్నీ గాసిప్స్ మాత్రమే. త్వరలోనే అన్ని విషయాలను అధికారికంగా ప్రకటిస్తారేమో చూడాలి.

# ఫస్ట్ లుక్



దివంగత సూపర్ స్టార్ కృష్ణ మనుమడు, రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ హీరోగా శ్రీనివాస మంగాపురం సినిమాతో ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఆరెక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాతో బాలీవుడ్ స్టార్ కిడ్ ప్రజంట్ యూత్ హార్ట్ త్రోబ్ రషా తడాని హీరోయిన్‌గా టాలీ వుఢ్‌లో అరంగేట్రం చేస్తోంది. వైజయంతీ మూవీస్ అశ్వినీదత్, ఆనంది ఆర్ట్స్ జెమినీ కిరణ్ సంయు క్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా జీవీ ప్రకాశ్ సంగీతం సమకూరుస్తున్నాడు.ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన టైటిల్, హీరో ఫస్ట్‌లుక్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేయగా తాజాగా సినిమాలో మంగ పాత్ర పోషిస్తున్న కథానాయిక రషా ఫస్ట్ లుక్ రివీల్ చేస్తూ వీడియో గ్లిమ్స్ రిలీజ్ చేశారు.

ఓ పూల తోటలో అచ్చ తెలుగమ్మాయి వేషధారణలో రషా లుక్ అదిరింది. కోటి మంది దేవతలు నా పక్కనుండి వెళ్తున్నా...నేను మాత్రం నిన్నే చూస్తూ ఉంటా.. అని శ్రీను చెబుతున్నట్లు నోట్ పెట్టారు. అంతేగాక బ్యాగ్రౌండ్‌లో వచ్చే విజిల్ సౌండ్ హైలెట్‌గా ఉంది. ఈ సినిమా సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా మే నెలలో విడుదలవుతుందని తెలుస్తోంది.

# మరో పాట



యాక్షన్ కింగ్ అర్జున్ తన కూతురు ఐశ్వర్యను హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం చేస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం సీతా పయనం ఈ సినిమాతో కన్నడ స్టార్ ఉపేంద్ర అన్న కుమారుడు నిరంజన్ హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. అర్జున్ స్వయంగా సినిమాను నిర్మించడంతో పాటు దర్శకత్వం వహి స్తుండడం విశేషం. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఆ సినిమా ఫిబ్రవరి 6న థియేటర్లకు రానుంది. కాగా ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన టీజర్, పాటలు ఒకదాన్ని మించి మరోటి విజయం సాధించడమే గాక సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా పయపమే పయనమే అంటూ సాగే సెన్సిబుల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ పాటకు కాసర్ల శ్యాం సాహిత్యం అందించగా స్వీయ సంగీతంలో అనూప్ రూబెన్స్ మరో సింగర్ సత్య ప్రకాశ్‌తో కలిసి ఆలపించారు. గత పాటల్లానే ఈ పాట కూడా వినగానే కరెక్ట్ అయ్యేలా అట్రాక్టివ్‌గా ఉంది.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.